## ధాన్యం కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



16లో..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 6, నవంబర్, 2022 16 పేజీలు


# కాగితాలకే కమిటీలు!

వివరాలు 2లో..



- గ్రామాల్లో కానరాని కమిటీల పర్యవేక్షణ
- నియామకాలనే పరిమితం
- ప్రభుత్వ పథకాల అమలులో కనిపించని పారదర్శకత
- కమిటీలు ఉన్నట్లు ప్రజలకే తెలియని వైనం
- కమిటీల పర్యవేక్షణ పై ప్రజల్లో అవగహన కల్పించాలి
- నామమాత్రంగానే కమిటీలు
- పర్యవేక్షించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి

ప్రభాతవార్త ప్రతినిధి ,వరంగల్:

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంది. అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా గట్టిగా చర్యలకు పూనుకుంది. పథకాలు ప్రతి ఒక్కరికి చేరేందుకు గ్రామాలతో పాటు మండలంలో సైతం కమిటీలను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల బలోపేతంతో పాటు వ్యవసాయంలో సాంకేతికతను ప్రొత్సహించడంతో పాటు ప్రజా పంపిణీ వ్యవస్థను పర్యవేక్షించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా రంగాల్లో ఉన్న నిపుణులు, విద్యావేత్తలు గ్రామాల్లో, మండల స్థాయి కమిటీలను నియమించింది.

# ఉత్కంఠ

నేడు మునుగోడు ఫలితాలు





2లో..

ఉత్కంఠ పోరులో విజేతలెవరో..?

ప్రధాన పార్టీల్లో గుబులు

ఫలితాల వైపే.. ఓరుగల్లు నేతల చూపు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
తెలంగాణ రాష్ట్రంలో ఏడాదిలో జరుగనున్న రాష్ట్ర శాసన సభ సాధారణ ఎన్నికలకు మునుగోడు ఉప పోరు ఎన్నిక సెమీ ఫైనల్ కావడంతో ప్రధాన పార్టీలైన అధికార టిఆర్ఎస్ పార్టీ, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మునుగోడు ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విషయం విధీతమే. దేశంలోనే అతి ఖారీదైన ఎన్నిక మునుగోడు ఉప ఎన్నిక ఐపిఎల్ బెట్టింగ్‌లను తలదన్నే విధంగా బెట్టింగులు జరిగాయన్న ప్రచారం జరుగడంతో పాటు దేశం మొత్తం మునుగోడు వైపే ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది. కాగా పార్టీలు మారే ఓరుగల్లు నేతలంతా మునుగోడు ఫలితాల వైపే ఎదురుచూస్తున్నారు.

## జిల్లా వైద్యాధికారులతో పీవో సమీక్షా సమావేశం

- విద్యార్థుల ఆరోగ్య స్థితిపై ఆరా
- గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాల ఏర్పాటు..





16లో..

## తండాలను పంచాయతీలుగా మార్చిన
# ఘనత కేసీఆర్‌దే



8లో.. మంత్రి ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్

పెద్దవంగర,ప్రభాతవార్త
గిరిజనుల ఎన్నో ఏండ్ల కల తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీయం కేసీఆర్‌దేనని గ్రామీణ అభివృద్ధి శాఖ అండ్ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌లు అన్నారు.

# కాగితాలకే కమిటీలు!

(మొదటి పేజీ తరువాయి..)

ఈ కమిటీలు కాస్తా కాగితాలకే పరిమితమయ్యాయి. గ్రామాల్లో, మండలాల్లో పర్యవేక్షిణ కమిటీలు ఉన్నట్లు ప్రజలకు తెలియడం లేదంటే, కమిటీల పనితీరు ఎలా ఉందో అర్థమవుతుంది. ప్రభుత్వం నిబంధనల ప్రకారంగా కమిటీలను నియమిస్తున్న కార్యకలాపాలు మాత్రం కాగితాలకే పరిమిత వుతున్నాయి. నెలల తరబడి సమావేశాలు నిర్వహించకపోవడం, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విలఫలమవుతున్నారు.

గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు, నిధుల వినియోగానికి ఆయా శాఖల్లో కమిటీలు ఏర్పాటు చేశారు. కానీ ఆవి నామమాత్రంగా మారడంత పేదలకు అందించే రేషన్ బియ్యం సరఫరా, విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకం, అంగన్‌వాడీలకు పోషకాహార పంపిణీలో సమస్యలు ఏర్పాడుతున్నాయి. అదవేధంగా ఆస్పత్రిలో సరైనా వైద్యం అందడం లేక మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

### పాఠశాల యాజమాన్య,మధ్యాహ్న భోజన కమిటీలు:

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం విద్యార్థులు తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో పాఠశాలకు కమిటీలను ఏర్పాటు చేసింది. ఆవికాస్త నామమాత్రంగా మారాయి. పాఠశాలలో ఏమైనా ప్రోగ్రాంలు అయినప్పుడే మాత్రమే కమిటీలు పాఠశాలలో దర్శనమిస్తున్నాయి. మిగితా రోజుల్లో మాత్రం పాఠశాలల సందర్శనను గాలికిఓదిలారు. ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టింది. పాఠశాలలో పర్యవేక్షణ కరువు కావడంతో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం విద్యార్థులకు అందడం లేదు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం, మెనూ ప్రకారం నిత్యం భోజనం అందించేందుకు మధ్యాహ్నభోజన కమిటీని ఏర్పాటు చేసింది. అందులో కమిటీ చైర్మన్‌గా తహసీల్దార్, కన్వీనర్‌గా హెచ్‌ఎంలు, ఎంపీడీఓ, ఎంఈవో, ఎంపీపీ, జడ్పీటీసీ, తల్లిదండ్రులు, విద్యాకమిటీ చైర్మన్ సభ్యులుగా ఉంటారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైనా భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలి, కానీ మండలంలో అలాంటి తనిఖీ చేసిన దఖలాలు కనిపించడం లేదు.

### ఆహార సలహాల కమిటీల జాడేది..:

గ్రామాల్లో ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా పని చేసేలా పేదలకు నిత్యావసర సరుకులు అందేలా చూసేందుకు ఆహార సలహ సంఘాలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీ చైర్మన్‌గా తహసీల్దార్, సభ్యులుగా అఖిలపక్ష పార్టీల నాయకులు ఉంటారు. పంపిణీ వ్యవస్థ సక్రమంగా నిర్వహించేలా ప్రతీ మూడు నెలలకోసారి సమావేశమై తీరుతెన్నుల పై చర్చించాలి. ప్రస్తుతం ఈ సంఘాలు ఎక్కడ సమావేశం కావడంలేదు.దీంతో పూర్తి స్థాయిలో సరుకుల పంపిణీ జరగడం లేదు. మండలంలో రేషన్ బియ్యం అక్రమ దందా యదేచ్ఛగా సాగుతోంది. దానిని నియంత్రించే పనిలో ఒక్కసారి కూడా చర్యలు తీసుకున్న దఖాలాలు కనిపించడం లేదు.

### అంగన్‌వాడీ పర్యవేక్షక సహాయ సంఘాలు కరువు..:

మాతాశిశు మరణాలను తగ్గిచడంతో పాటు ప్రతి పేదకు సంపూర్ణ పోషకాహారం అందించించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు,చిన్నారుల ఆరోగ్యాన్ని నిత్యం పర్యవేక్షించేందుకు అంగన్‌వాడీ పర్యవేక్షక సహాయక సంఘాలను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో సర్పంచ్ చైర్మన్‌గా, అంగన్‌వాడీ టీచర్ కన్వీనర్‌గా, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్త, విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి, కిశోర బాలిక,ఉపాధ్యాయుడు, చిన్నారుల తల్లి, గర్భిణులు సభ్యులుగా ఉంటారు. ప్రతి నెల సమావేశమై అందుతున్న సేవలను పర్యవేక్షణ చేయాల్సి ఉండగా, ఆ పర్యవేక్షణలు కనిపించడం లేదు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాల నుంచి పౌష్టికాహారం పక్కదారి పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్పందించి, మండలంలో, గ్రామాల్లో కమిటీల పని చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి లబ్ధిదారులకు అందేలా కమిటీలకు ఆదేశాలు జారీ చేయాలి.

# ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి..)

కాగా ప్రధాన పార్టీలు ఎవరికి వారే గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికి లోపల మాత్రం గుబులు అలుముకుంది. ఎగ్జిట్ పోల్ సర్వేలన్ని అధికార టీఆర్ఎస్ పార్టీ వైపే మొగ్గు చూపడం తెలిసిందే. కాగా రెండు సంస్థలు మునుగోడు ఓటర్లు బిజెపి వైపే అని శనివారం ఆలస్యంగా తేల్చడంతో లెక్కలు తారుమారు అవుతాయన్న చర్చ కొనసాగుతుంది. కాగా ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో అధికార టీఆర్ఎస్ పార్టీలో అసమ్మతిగా ఉన్న నేతలు మునుగోడులో కమలం వికసిస్తే గులాబి పార్టీని వీడి బిజెపి తీర్థం పుచ్చుకోవాలని గంపెడు ఆశలతో ఉన్నారు. ఒక వేళ కాంగ్రెస్ పార్టీ గెలిస్తే కాంగ్రెస్‌లోకి సైతం వలసలు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు భావించారు. కాగా అధికార టీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తే పార్టీ మారుతామని గంపెడు ఆశతో ఎదురుచూస్తున్న పార్టీ పిరాయింపు దారులు గమ్మునుండాలన్నా ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఉప పోరులో విజయం సాధించి తెలంగాణలో పాగా వేయాలన్నారు. కమలం పార్టీ ఆశలు నెరవేరుతాయా..? అధికార టీఆర్ఎస్ పార్టీ విజయం సాధించి తెలంగాణ రాష్ట్రంలో రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో మూడో సారి ముచ్చటగా అధికారాన్ని చేపట్టి... హ్యాట్రిక్ కొట్టాలని గులాబి బాస్ సీఎం కేసిఆర్ ఆశిస్తున్న నేపథ్యంలో గులాబీ పార్టీలో మునుగోడు ఫలితం జోష్ నింపనుంది. మునుగోడులో హస్తం పార్టీ తన స్థానాన్ని పదిల పరుచుకున్నట్లయితే దాని ప్రభావం రాష్ట్రమంతా విస్తరిస్తుందని కాంగ్రెస్ నేతలు గంపెడు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఏదేమైనా నేడు మునుగోడు ఉప పోరు ఫలితాలు ఓరుగల్లు రాజకీయాలపై పెనుప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. విజేతలు ఎవరో వేచి చూడాల్సిందే.

## ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేయాలి

దుగ్గొండి, నవంబర్ 5, ప్రభాతవార్త

గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేసేవిధంగా నిరంతరం పాటుపడాలని పాఠశాల చైర్మన్ ఈద సురేందర్ అన్నారు. మండలంలోని మైసంపల్లి, ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు బెల్టులను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే మధ్యాహ్నభోజనం, ఉపకార వేతనం, రవాణా సౌకర్యం, ఉచిత విద్య ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేవిధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేముల రజిని, ఉపాధ్యాయులు స్వరూప రాణి, వెంకటేశ్వర్లు, ఇంద్రసేనారెడ్డి, లీల, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత సమాజం కోసం పాటుబడాలి

ధర్మసాగర్, నవంబర్ 5, ప్రభాతవార్త

మండలంలోని తాటికాయల గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం విజిలెన్స్ అవగాహణ వారోత్సవాలు నిర్వహణలో భాగంగా శనివాం గ్రామ సర్పంచ్ పెసరు రమేష్ ఆధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించి గ్రామస్థాయి అధికారులచే, గ్రామ ప్రజలతో ఇంటిగ్రేటి ప్లెడ్జ్ చేయించడం జరిగింది. అదేవిధంగా ఉద్యోగులచే ఆన్‌లైన్ ద్వారా ఇంటిగ్రేటి ప్లెడ్జ్ చేయించడం జరిగింది. అదేవిధంగా ఉద్యోగులచే ఆన్‌లైన్ ద్వారా ఇంటిగ్రిటీ ప్లెడ్జ్ చేయించడం జరిగింది. అదేవిధంగా ఉద్యోగులచే ఆన్‌లైన్ ద్వారా ఇంటిగ్రేటి ప్లెడ్జి సివిల్ వెబ్‌సైట్ ద్వారా చేయుట గురించి తెలపడమైంది. అనంతరం గ్రామంలోని హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయురాలు తారాభాయి ఆధ్వర్యంలో అవినీతి రహిత భారతదేశం గురించి పిల్లలకు క్విజ్ డిబేట్, వ్యాస రచన పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి అవార్డ్స్ అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం ధర్మసాగర్ మండల అధ్యక్షుడు పెసరు రమేష్ మాట్లాడుతూ వివిధ రకాల పనుల కోసం లంచాలు తీసుకోవడం ఎంత తప్పో, ఇవ్వడం కూడా అంతే తప్పని అన్నారు. ఎంపీటీసీ ననుబాల సోమక్క మాట్లాడుతూ అందరూ కలిసి కట్టుగా పనిచేసినప్పుడే అవినీతి రహిత సమాజం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొల్లేపాక అన్నపూర్ణ వార్డు సభ్యులు, పంచాయితీ సెక్రటరీ అనగాని రవీందర్, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## డివిజన్‌లో పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా నిర్వహించాలి

పోచమ్మమైదాన్, నవంబర్ 5, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ మహానగరం 28వ డివిజన్ కార్పోరేటర్ గందె కల్పన నవీన్ ఆదేశాల మేరకు డ్రైనేజీ కాలువలు, శానిటేషన్ పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వల్ల దోమలు, వాతావరణ మార్పుల వల్ల సీజనల్ వ్యాధులు ప్రభవిల్లే ప్రమాదం పొంచి ఉన్నందున డివిజన్ ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా డివిజన్ పరిధిలోని కాలనీలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని బల్దియా శానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డిని ఆదేశించడం జరిగింది. స్థానిక కార్పోరేటర్ సూచనల మేరకు జవాన్ శానిటరీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులతో శాంతినికేతన్ పాఠశాల వీధి, దుర్గేశ్వర స్వామి ఆలయం వీధులతోపాటు పలు కాలనీ రోడ్లు పక్కన ఉన్న చెత్త కుప్పలను, డ్రైనేజీ కాలువలలో నిలిచి ఉన్న వ్యర్థాలను తీయించడం జరిగింది. అనంతరం స్థానిక కార్పోరేటర్ ఆధ్వర్యంలో డివిజన్ జవాన్ కుమ్మరి అశోక్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్లు కొత్తకొండ శ్రీనివాస్, శానిటరీ సిబ్బంది, పారిశుద్ధ్యకార్మికులు, డివిజన్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా తెరాస పార్టీ

### వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్

ఐనవోలు,ప్రభాతవార్త

ప్రతి కార్యకర్త కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తోందని వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.శనివారం మండలంలోని సింగారం గ్రామానికి చెందిన దాసరి నరసింహారెడ్డి ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో మృతి చెందారు.టిఆర్ఎస్ పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న ఆయనకి పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైనరూ.2లక్షల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును ఎమ్మెల్యే అరూరి రమేష్ స్వయంగా మృతుడి ఇంటికెళ్లి బాధితురాలికి అందజేశారు.దీంతో బాధితురాలు సీఎం కేసీఆర్,ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం అదే గ్రామానికి చెందిన ఐదుగురు కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు రూ.5,00580 విలువ గల చెక్కులను అందజేశారు.కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ జయపాల్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి,నాయకులు పల్లకొండ సురేష్,సింగారపు రాజు,ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## సంచార జీవితాలు కూడు గుడ్డకోసం రాష్ట్రాలు దాటిన గొర్ల కాపరులు

ఎల్కతుర్తి, నవంబర్ 5, ప్రభాతవార్త

మండల కేంద్రంలోకి గొర్ల కాపరులు ఒరిస్సా చత్తీస్ గడ్ పరిసర ప్రాంతాల నుంచి తెలంగాణకు ఏటూరు నాగారం మహబూబ్ నగర్ మీదుగా మండలంలోని పంట పొలాలకు వెళ్లి మోస్తూ వెళ్తూ పంట పొలాలు కోయగానే వేయిల గొర్లను మేపుకుంటూ ఉమ్మడి కుటుంబంలా ఉంటూ గాడుదల మీద ఆహార సామాను వేసుకొని జీవనం సాగిస్తున్న క్రమంలో వారి జీవన విధానం గొర్ల కాపరులు మండలంలోని వచ్చి రెండు రోజులు మాత్రమే ఉండి సంచార విధానాన్ని చేసుకొని జిల్లాల నుంచి ఆంధ్ర రాష్ట్రాల మీదుగా వెళ్తున్నామని వారు అన్నారు. వీరి వృత్తి విధానం సంచార విధానమని అంటారు వీరి జీవనశైలి గొర్లకాపరులు వారు అభివృద్ధి చెందడం కాదని కూడు గుడ్డ మాత్రమే అని మాకు ఇండ్లు ఉండవని రాష్ట్రాలు దాటి వస్తున్నామని గొర్ల కాపరులు ఈ సందర్భంగా అన్నారు.

ఒక్కొక్కరికి 100 గొర్రెల నుంచి 150 గొర్రెల వరకు వేల సంఖ్యలో ఉన్నాయని గుంపులు గుంపులుగా ఏర్పాటు చేసుకొని రాత్రి వేళలో ఒకే దగ్గర కలిసి ఉంటున్నామని ఈ సందర్భంగా వారు అన్నారు.

## భారత్ జూడో యాత్రలో పాల్గొన్న మడిపెల్లి కృష్ణ

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

భారత్ జూడో యాత్రలో మద్ధతుగా వరంగల్ తూర్పు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడిపెల్లి కృష్ణ గౌడ్, జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్రకు మద్ధతుగా వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీని కలవడం చాలా ఆనందంగా ఉందని, రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి బాధ్యతలు చేపట్టి, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన జూడో యాత్ర ఎంతో విజయవంతంగా ముందుకు సాగుతుందని అంతేకాకుండా యాత్రలో అత్యధిక సంఖ్యలో యువత పాల్గొంటున్నారని, మేమంతా మద్దతుగా ఎల్లప్పుడూ ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు కాంగ్రెస్ నాయకులు మంతెన సునీత, శ్రీలత, దాడి శివ, బొట్ల ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలుస్తున్న తాటికాయల గ్రామ పంచాయితీ కార్యదర్శి

### –నాకు లంచం ఇవ్వద్దంటూ జిపిలో పోస్టర్

ధర్మసాగర్, నవంబర్ 5, ప్రభాతవార్త

తాటికాయల గ్రామంలో పంచాయితీ సెక్రటరీగా పనిచేస్తున్న అనగాని రవీందర్ అందరికీ ఆదర్శంగా నిలుస్తూ గ్రామ పంచాయితీ కార్యాలయంలో అవినీతి రహిత సమాజంలో నిర్మాణంలో భాగంగా గ్రామ ప్రజల నుంచి వివిధ రకాల పనులు చేయుటకు గాను ప్రజల నుంచి ఎలాంటి డబ్బులు కానీ, లంచాలు కానీ తీసుకోమని నోటీస్ బోర్డుపై వ్రాయించి, పోస్టర్ వేయించారు. అదేవిధంగా సీవిసి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఇంటిగ్రేటి ప్లేడ్జీ చేసి సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ సెక్రటరీ నుంచి సర్టిఫికేట్ కూడా పొందాడు. ఈ అవినీతి వారోత్సవాల సందర్భంగా పంచాయితీ సెక్రటరీ అనగాని రవీందర్ మాట్లాడుతూ భారతదేశంను అవినీతి దేశంగా మార్చుకు తన వంతు ప్రయత్నంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కార్యదర్శి పట్ల గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దళితుల భూములకు పట్టాలివ్వాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

*హసన్‌పర్తి నవంబర్ 5(ప్రభాతవార్త):*

హసన్‌పర్తి మండలంలోని భీమారంలో రెవెన్యూలో గల 340సర్వే నంబర్లో భీమారం ఎస్.సి వారికి చెందిన భూములకు తెలంగాణ పట్టా పాసు పుస్తకములు ఇవ్వాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ను కలసి వినితి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వారసత్వంగా సాగు చేసుకుటున్న దళితుల భూములకు పట్టాలు ఇప్పించాలని రైతు బందు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టరీబాబు నాయకత్వంలో ఎమ్మెల్యేను కలిసి విన్నవించు కున్నామని తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని కేసీఆర్ తో మాట్లాడి న్యాయం చేస్తానని మాటిచ్చారని అన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకపోతానని, హామీ ఇచ్చారని తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి, భీమా సొమ్ము చెక్కులు లబ్ధిదారులకు పంపిణి

### వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి

*మామునూర్, నవంబర్ 5(ప్రభాతవార్త:*



గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ సింగారం గ్రామానికి చెందిన 5 గురుకి కళ్యాణలక్ష్మి లబ్ధిదారుల కు 5లక్షల 580రూపాయలు విలువ గల చెక్కుల ను బిఆర్ఎస్ వరంగల్‌జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అరూరి రమేష్ స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన దాసరి నరసింహ రెడ్డి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మరణించారు. వీరికి పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయలపార్టీ ఇన్సూరెన్స్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులైన దాసరి విజయకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలో ఏఒక్క టీఆర్ఎస్ కార్యకర్తకు, ఏకుటుంబానికి అన్యాయం జరుగదని ప్రతి విషయంలో కంటికి రెప్పలా కాపాడు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట దర్గా సిఎసిఎస్ చైర్మన్ ఊకంటి వనరెడ్డి, మండల రైతు బందు కోఆర్డినేటర్ కంకణాల సంపత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు దొపతి జయపాల్‌రెడ్డి, ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి

### వరంగల్ ఏ.సి.పి కలకోట గిరికుమార్

*వరంగల్ క్రైమ్ నవంబర్ 5, ప్రభాతవార్త:*



సామాజిక మాధ్యమాలు ప్రస్తుత రోజుల్లో విప రీతంగా ప్రజ్వ రిల్లుతున్న నేప ధ్యంలో కళాశాల విద్యార్థినిలు, మహిళలు సైబర్, క్రైమ్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని వరంగల్ ఎ.సి.పి కలకోట గిరికుమార్ అన్నారు. వరంగల్ డివిజన్ మిల్స్‌కాలనీ పరిధిలోని ఎ.ఎస్.ఎమ్ కళాశాలలో మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ ముస్క శ్రీనివాస్ ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్ అవగాహన కార్యకమంకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంలో ఏసీపీ మాట్లాడుతూ ప్రస్తుం టెక్నాలజీ పెరుగుతున్న ఈ రోజుల్లో సైబర్ నేరాలు చేసే దుండగులు ఎక్కువ అయ్యారని, వారి నుండి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు సామాజిక మాధమాల్లో ఎలాంటి అవసరమైన పోస్టింగులకు సమాధానం ఇవ్వరాదని తెలిపారు. వాట్స్‌ఆప్, ఇన్‌స్ట్రాగ్రామ్ ల ద్వారా అమ్మాయిలను ప్రలోభాలకు గురి చేసే మోసాలకు పాల్పడుతున్నారని, అలాటి మెసేజ్ లకు దూరంగా ఉండాలని సూంచించారు. కళాశాల ఉపాద్యాయులు సైతం విద్యార్థుల స్థితిగతులను, నడవడికను ఎప్పటి కప్పుడూ కనిపెట్టుకుంటు ఉండాలని, అవసరం అయితే వారి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఉందన్న విషయాన్ని గుర్తుంచుకోని నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విల్స్‌కాలని ఎస్సై అనిల్ కుమార్, కళాశాల ఉ పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత కోసమే రాహుల్‌గాంధీ జోడో యాత్ర

### -యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్

*పరకాల, నవంబర్ 5, ప్రభాతవార్త*



జాతీయ సమైక్యత కొరకు రాహుల్ గాంధీ జూడో యాత్ర ప్రారం భించినట్లు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొయ్యాడ శ్రీనివాస్ అన్నారు. శనివారం రాహుల్‌జోడో యాత్రలో సంగారెడ్డి జిల్లా జోగిపేటలో పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ విద్వేష విష, విమర్శల విద్వంసాలతో విచ్చిన్నం నుండి విడుదల కోసం వేసిన అడుగే భారత్ జోడోయాత్ర అని తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రాహుల్ యాత్రకు ప్రజల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుందని, దేశ సమగ్రతను కాపాడే కాబోయే భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని, యువకులు, పెద్దలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారని, వారి యాత్రలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని, రాష్ట్రంలోనే కాదు దేశంలో నలుమూలల కాంగ్రెస్ పవనాలు విస్తున్నాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న విద్వేషపూరితమైనటువంటి మతాలను వర్గాలను విభజించి కుట్రపూరితమైనటువంటి పరిపాలన చేస్తున్న సందర్భంగా ప్రజాస్వామ్య భారతదేశంలో అన్ని వర్గాలను ఒకే తాటిపైకి తెచ్చిన భారత నిర్మాణాన్ని చేయాలని ఉద్దేశంతోనే దేశ వ్యాప్తంగా 3750 కిలో మీటర్ల పాదయాత్ర చేయనున్నట్లు పేర్కొన్నారు.

## భవన నిర్మా కార్మిక జిల్లా కమిటీ సమావేశం

### జిల్లా అధ్యక్షుడు ఎండి సాధిక్

*మామునూర్ నవంబర్ 5(ప్రభాతవార్త:*



భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘ జిల్లా సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎండి సాధిక్ అధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎంజాల మల్లేషం,రాష్ట్ర కార్మిక నాయకులు హజరై కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికుల ఐక్యత కోసం, సంఘ బలోపేతానికి కావాల్సిన హన్మకొండ జిల్లా పూర్తి కమిటీని సాధిక్, రాష్ట్ర నాయకుల సమక్షంలో నియమించడం జరిగింది. జిల్లా ఉపాదక్ష్యులుగా దుప్పటి సాంబయ్య, గిన్నారపు రవి, రెనుమల్ల శ్యామ్, మినుగు రవి, జెరిపోతుల సారంగపాణి, కళ్యాణ్, అనిల్, బిక్షపతి, ముత్యం అశోక్, బాబు, సాయి, రాజు, స్వామి, సంపత్, అరుణ్, రవిలను, రాష్ట్ర, జిల్లా నాయకులు థశరతం, మహేందర్, సారంగపాణి, రాజు సలహామేరకు ప్రకటించారు

## రాయితో దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు

### మట్వాడా ఇన్స్‌పెక్టర్ సీహెచ్.రమేష్

*వరంగల్ క్రైమ్ నవంబర్ 5(ప్రభాతవార్త:*



వరంగల్ ఆటోనగర్ లో వరుసకు బావ అయిన వ్యక్తి పై అతని సోంత బామ్మర్ధి రాయితో దాడి చేసిన ఘటనలో ఆ యువకునిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు మట్వాడా ఇన్స్‌పెక్టర్ సీహెచ్ రమేష్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి వివరాలు వెల్లడిస్తూ ఆటో నగర్ జంక్షన్లో ఓ వ్యక్తిపై తన అక్కను కాపురానికి తీసుకువెళ్లడం లేదనే నెపంతో బాధితుని తోడల్లుడు, బామ్మర్ధి కలిసి దాడి చేయడం జరిగిందని ప్రధమ చికిత్స నిమిత్తం ఎంజీఎంకు పంపామని, చికిత్స పోందుతున్న యివకుడు బామ్మర్ధి రాయితోను, కర్రతోను దాడి చేసి గాయం చేసిన్నట్లుగా పిర్యాదు చేసారని అన్నారు. పిర్యాదు తీసుకుని కేసు నమోదు చేశామని దర్యాప్తు అనంతరం చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## విత్తనాల కంపెనీలపై కేసులు నమోదు చేయాలి

### - సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా, జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 05, ప్రభాతవార్త:*




రైతులు ఆరుగాలం కష్టపడుతూ రెక్కలు ముక్కలు చేసుకొని పంటను సాగుచేసుకుంటుంటే కొంతమందది వ్యాపారస్తులు విత్తనాల కంపెనీలతో కుమ్మక్కై రైతులకు నకిలీ విత్తనాలను ఇవ్వడం జరిగిందని, అలాంటి కంపెనీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా, జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మట్లాడుతూ జిల్లాలోని గూడూరు, మహబూబాబాద్, దంతాలపల్లి, వరంగల్ జిల్లాలో నెక్కొండ, చెన్నారావుపేట, రాయపర్తి, ఇతర మండలాలలో నకిలీ వరి, మిర్చీ విత్తనాలు పంపిణీ చేశారన్నారు. రైతులు వందల ఎకరాలలో నకిలీ విత్తనాలు వేసి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి మోస పోయా రన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిర్రా సూరి, కె. భాస్కర్‌రెడ్డి, భీమా, పైండ్ల యాకయ్య, వెంకన్న, సుందర్, వీరు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక ర్యాలీకి మానవత దృక్పథం చూపిన ఎసిపి కి కృతజ్ఞతలు

*మామునూర్ నవంబర్ 5(ప్రభాతవార్త:*

బిఎన్ఆర్‌కెఎస్ జిల్లా కార్మిక నాయకుల ఆద్వర్యంలో కార్మిక సమస్యలపై గత నెల 31న చేసిన బైక్ ర్యాలీకి మానవతా దృక్ప తంతో బైక్ ర్యాలీకి సహాక రించిన హన్మకొండ ఎ.సి.పి కిరణ్ కుమార్ ను శనివారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. రంగాల కార్మిక సంఘం తరుపున దన్య వాదాలు తెలిపారు. రాష్ట్ర కార్య దర్శి పంకెర్ల కుమార స్వామి, జిల్లా అధ్యక్షులు మూల వీర నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అజిముద్ధిన్, సారయ్య, తదితర కార్మిక నాయకులు

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE CUM XXIV ADDL, M.M COURT, R.R.DIST, AT HAYATHNAGAR
I.A.NO. OF 2022
IN
I.A.NO. 872 OF 2018
IN
O.S.NO. 392 OF 2018

Between:
**Smt. Dhravidam Prasanna Kumari** ...Petitioner/Plaintiff
AND
**Sanjay Kumar Bavipati & Another** ...Respondents/Defendants

To.
**Narra Ramakanth Reddy,** S/o. Late Narra Shanishwar Reddy, Aged about 44 years, Occ. Business, R/o. H.No.8-83, Bachanapet village and Mandal Warangal District, Cell No.9160333331.

Whereas the plaintiff has instituted the above suit against you and another for declaration of title and recovery of possession in an extent of 350 Sq.Yards. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 21st day of November, 2022 at 10.30 am. in the forenoon to answer the claim and further you are hereby directed to file on that day a written statement of your defence and to produce on the said day all documents in your possession or power upon which you base your defence.

Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence as exparte.

(BY ORDER OF THE COURT)
**N. Sreekanth Yadav**
**B. Kavita Yadav**
**Advocates**
H.No.17-1-383/A/9, Vinaynagar Colony. Saidabad, Hyderabad - 500 059.
**Ph: 9848269574, 9848992474.**

CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ **I, KOLIPAKA KOMURAIAH** S/o k.uppalaiah born on 10/03/1969 residing at 2-53 yelkurthi, changing my name to kolipaka Cornelius vide affidavit dated 3/11/2022 at **K. SRILATHA HANAMKONDA.**

**(Ro.No.37914)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




## ఘనంగా సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు

*పోచమ్మమైదాన్, నవంబర్ 5, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ మహానగరం 27వ డివిజన్ ,టీఆర్ఎస్ నాయకులు చింతాకుల సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు గోవిందరాజస్వామి ఆలయ ప్రధానార్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి, స్థానిక ప్రజల ఆధ్వర్యంలో డివిజన్‌లో కేక్ కటింగ్ చేసి ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆత్మీయుడుగా, డివిజన్ కార్యకర్తలకు అండగా నిలిచే నాయకులని వారు కొనియాడారు. అనంతరం డివిజన్‌లో శరత్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో స్థానికులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో సుమారు 200 మంది కంటి పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పోరేటర్ గందె కల్పన నవీన్, చింతాకుల అనిల్ కుమార్, సోమిశెట్టి ప్రవీణ్, ప్రముఖ వ్యాపారవేత్తలు, డివిజన్ ప్రజలు, అభిమానులు కలిసి సునీల్‌కుమార్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మద్యం ప్రియులకు చుక్కలు చూపిస్తున్న ఎల్కతుర్తి పోలీసులు

*ఎల్కతుర్తి, నవంబర్ 5, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో స్థానిక ఎస్సై పరమేష్ ఆధ్వర్యంలో సాయంకాలం పూట మద్యం ప్రియులకు చుక్కలు చూపిస్తూ వాహనదారులను చెక్ చేస్తూ మద్యం తాగుతున్న విషయాన్ని పసిగడుతూ మద్యం సేవించిన వారిని డ్రంక్ అండ్ డ్రైవ్ కింద వారిని స్టేషన్‌కు తరలిస్తున్నారు. పోలీసులకు చెక్ చేస్తున్న విషయాన్ని వాహనదారులు పరారవుతు కనిపించారు. ఇలాంటివి డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం పై పోలీసుల పనితీరును మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శంకర్ సురేందర్ సదానందం శంకర్ హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, కుమారస్వామి సంపత్ తదితరులున్నారు.

## ముల్కనూర్‌లో గ్రామసభ

*భీమదేవరపల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త*



ముల్కనూర్ గ్రామపంచాయితీలో గ్రామసభ నిర్వహించారు. శనివారం స్థానిక సర్పంచ్ మాడుగుల కొమురయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో గ్రామంలోని నీటి సరఫరా డ్రైనేజ్ తడి పొడి చెత్త డంపింగ్ నిర్వహణ హరితహారంలో వృక్షాల పెంపకం ప్రజల వైద్య ఆరోగ్య పై గ్రామ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రెటరీ పూర్ణచందర్ ఉప సర్పంచ్ సుద్దాల రఘు, ముల్కనూర్ ప్రభుత్వ ఆస్పత్రి హెచ్ఓ రాజేశ్వర్ ఏఎన్ఎంలు అంగన్వాడీ కార్యకర్తలు మహిళా సంఘ సీఏలు వీవోలు వార్డు సభ్యులు గ్రామ కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు తెలంగాణ వైతాళికులు ఆదర్శం

*పరకాల, నవంబర్ 5, ప్రభాతవార్త*



తెలంగాణ వైతాళికులకు గౌరవించుకోవడం మన కర్తవ్యమని, నేటి యువత దాశరథిని ఆదర్శంగా తీసుకోవాలని పరకాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు అన్నారు. తెలంగాణ సాహితి సౌరభం దాశరథి కృష్ణమాచార్య వర్ధంతి సంద ర్భంగా ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని సగర్వంగా ప్రకటించి, తెలంగాణలో ఉద్యమ చైతన్యం కలిగించిన గొప్ప కవి, ఉద్యమకారుడు దాశరథి కృష్ణమాచార్యులు అని అన్నారు. అగ్నిధార పేరుతో ప్రజలను జాగృతం చేశారని తెలిపారు. సాహిత్య రంగంలో దాశరథి సేవలకు గుర్తుగా తెలంగాణ ప్రభుత్వం ఆయన జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నదని, దాశరథి పేరుతో ప్రభుత్వం అవార్డును అందిస్తున్నదని చెప్పారు. సాహిత్యమే ఆయుధంగా స్వాతంత్ర్య పోరాటం చేసిన మహాధీరుడు దాశరథి అని కొనియాడారు. తెలంగాణ విముక్తి కోసం ఆయన అందించిన స్ఫూర్తి చేసిన రచనలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయని అన్నారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా నినదించిన దాశరథి, తెలంగాణ ప్రజల స్వేచ్ఛ కోసం చారిత్రక ఉద్యమానికి ప్రేరణగా నిలిచారన్నారు. దాశరథి తెలుగు కవి అయినప్పటికి తెలుగు, ఉర్దూలను ఆయన తన రెండు కండ్లుగా భావించి సాహిత్య జీవనం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటి సభ్యులు పావుశెట్టి వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, పర కాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపాల్ కౌన్సిలర్లు, చెరిపెల్లి సునీత శంకర్, యూత్ అధ్యక్షులు మొలుగూరి శ్రీనివాస్, బీసీ సెల్ ఉపాధ్యక్షులు మునుకుంట్ల రాజు, ఎస్సీ సెల్ కార్యదర్శి రాజారమేష్, వార్డు అధ్యక్షులు ఏరుకొండ అవినాశ్, బొచ్చు శ్రీనివాస్, బొచ్చు వెంకటేష్, కోగిల డబ్బాల రవి, మంద విజేందర్, ఆకునూరి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## పరమశివునికి కార్తీక మాసం క్షీరాబ్ధి ద్వాదశి ప్రత్యేక పూజలు

*పరకాల, నవంబర్ 5, ప్రభాతవార్త*

పరకాల పట్టణంలోని శ్రీభవానీ కుంకుమేశ్వరస్వామి శివాలయంలో శనివారం క్షీరాబ్ధి ద్వదశి సందర్భంగా ఈశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈశ్వరుడికి విశేషంగా రుద్రాభిషేకం, పుష్పార్చన, బిల్వార్చన, శ్రీచక్రదేవతకు కుంకుమార్చన, నీరజనం మంత్రపుష్పం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కోమాళ్ళపల్లి నాగభూషణ శర్మ, సంపత్‌కుమార్ శర్మ ఘనంగా పూజలు నిర్వహించారు.

**అన్నదానం గొప్పది....**

అన్ని దానాల్లో కంటే అన్నదానం గొప్పదని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి తెలిపారు. శనివారం పట్టణంలోని భవానీ కుంకుమేశ్వరస్వామి దేవాలయంలోని మున్సిపల్ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ హరిప్రసాద్ ఆద్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ... ఎంత సంపద ఉన్న నలుగురికి పెట్టే గుణం ఉన్న వాడే అసలైన ధనవంతుడిని పేర్కొన్నారు. భక్తులకు అన్నం, సాంబారు, మజ్జిగతో కలిసి వడ్డించారు. అన్నదానం చేసిన వారిని అబి



నందించి ఇదేవిధంగా కొనసాగించేందుకు తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి, ధర్మకర్తలు రాజు, శ్రీధర్, రఘుపతి, సుజాత– రాజు దంపతులు, ప్రసాద్ భక్తులు పాల్గొన్నారు

## రోడ్డుపై కల్లాలు.. యమ పాశంగా మారే

### - తీవ్ర గాయాలు మృత్యువాత భారిన పడుతున్న వాహనదారులు

### -రైతులకు కల్లాల ఏర్పాటుకు అవగాహన కల్పించండి

*ప్రభాతవార్త, భీమదేవరపల్లి*

రైతులు రోడ్లపై కల్లాలు యమపాశాలుగా మారాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులు తమ వ్యవసాయ బావుల వద్ద కల్లాలు ఏర్పాటు చేసుకోవాలని ఆర్థిక సహాయం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులు తమ వ్యవసాయ బావుల వద్ద కల్లాలు ఏర్పాటు చేసుకోవాలని ఆర్థిక సహాయం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన పథకాన్ని రైతులు కొందరు మాత్రమే సద్వినియోగం చేసుకొని మిగతా రైతులు రోడ్లపై వరి కల్లాలను ఏర్పాటు చేస్తూ వాహనదారులకు ప్రమాదకారులుగా మారాయి. రోడ్లపై వరి కల్లాల వల్ల ఇరుకు రోడ్లు ఏర్పడివాహనదారుల ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారులకు వెలుతురు లేక సరిగా కనిపించక తీవ్ర ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారని ప్రమాదం భారిన పడిన వాహనదారుల కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు వ్యవసాయ బావుల దగ్గరగా ఉండే రోడ్లపై రైస్ మిల్లుకు అతి సమీపంలో ఉన్న రోడ్లపై రైస్ మిల్ యజమానులు వారు కొనుగోలు చేసే రైతు ధాన్యాన్ని రోడ్లపై ఆరవేయడం వల్ల వరిధాన్యం తేమ కోల్పోయి అధిక ధర పలుకుతుందని రైతుల ఆశ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం చెరువు తీసుకొని రైతులకు రోడ్లపై కల్లాల వల్ల కలిగే ప్రమాదాలు వాహనదారుల కుటుంబాలకు జరిగే తీవ్ర నష్టం అవగాహణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.



## హైకోర్టు ప్రభుత్వ ప్లీడర్ జయకర్‌కు ఘన సన్మానం

*గీసుగొండ, నవంబర్ 5, ప్రభాతవార్త*

గీసుగొండ మండలం ధర్మారాఇకి చెందిన ప్రముఖ సీనియర్ హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది బైరపాక జయకర్ ద్వితీ సారిగా హైకోర్టుకు ప్రభుత్వ ప్లీడర్‌గా నియమితులు కావడంతో ఈ సందర్భంగా వరంల్ జిల్లా న్యాయ వాదుల భార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టులో శనివారం జయకర్‌ను అత్యంత ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది ఎల్కుర్తి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ జయకర్ హైకోర్టుకు రెండు పర్యాయాలు ప్రభుత్వ ప్లీడర్‌గా నియమితులు కావడం హర్షనీయమని కొనియాడారు. ప్రభుత్వన్యాయవాదిగా అత్యంత కీలకమైన ప్రభుత్వ కేసులను చేధించడంతో ఆరితేరిన దిట్టగా రాణిస్తూ ప్రభుత్వమన్ననలు పొందుతూ జయకర్‌ను, ప్రభుత్వం మళ్లీ హైకోర్టుకు రెండవ విడతగా ప్రభుత్వ ప్లీడర్‌గా నియమించిందని ఈ నియామకము ఉమ్మడి జిల్లా బార్ అసోసియేషన్‌కే గర్వకారణమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. జయకర్ మున్ముందు మరెన్నో పదోన్నతులు పొందుతూ అదే హైకోర్టులో జడ్జిగా నియమితులు కావాలని జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాదులు కొంగర పూర్ణచందర్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గునిగంటి శ్రీనివాస్, బార్ కౌన్సిల్‌మెంబర్ దుస్స జనార్ధన్ తదితర సీనియర్ న్యావాదులు పాల్గొన్నారు.



# ప్రైవేటు, విదేశీ యూనివర్శిటీలకు దేశంలో అనుమతి ఎందుకు

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు5, ప్రభాతవార్త:**

పీడీఎస్‌యు రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా రెండోరోజు విద్యాగోష్టిని ప్రతినిధుల సభలో నిర్వహించడం జరిగింది. ప్రతినిధుల సభను ఆహ్వాన సంఘం అధ్యక్షురాలు ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే స్వాగతోపన్యాసం చేస్తూ విప్లవ విద్యార్థి ఉద్యమాలకు పుట్టినిల్లు అయిన వరంగల్ నగరంలో పీడీఎస్‌యు రాష్ట్ర మహాసభలు నిర్వహించడం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైదని, పీడీఎస్‌యు మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మహాసభలో సమాజానికి ఉపయోగపడే చర్చలుజరిపి విద్యార్థులకు అండగా నిలవాలని తెలిపారు. అనంతరం ప్రతినిధుల మహాసభను అఖిలభారత విద్యహక్కుల వేదిక జాతీయ నాయకులు ప్రొఫెసర్ అనిల్ సద్గోపాల్ ప్రారంభిస్తూ మాట్లాడారు.




కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు విదేశీ యూనివర్శిటీలకు ఎందుకు అనుమతులు ఇస్తున్నారో ప్రజలకుస్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ ఆర్థిక సామాజిక అసమానతలకు కారణం కానుందని, దీనికి వ్యతిరేకంగా పీడీఎస్‌యులాంటి విద్యార్థిసంస్తలు పోరాడుతున్నాయని వీరికి ప్రజల మద్దతు తెలుపాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎం.రవీందర్‌రెడ్డి, కె.గోవర్ధన్, రామకృష్ణ గనిరాజు, రాజశేఖర్, శరత్‌నాయకర్, ఎం.పరుశరామ్, విజయ్‌కన్నా, రాకేష్, ఎ.సాంబ, ఎం.సురేష్, రియాజ్, మంజుల, నాగరాజు, గణేష్, రత్నం పాల్గొన్నారు.

## స్వచ్ఛత దినచర్యలో భాగం కావాలి

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు5, ప్రభాతవార్త:**




స్వచ్ఛత దినచర్యలో భాగం కావాలి అని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ సెమినార్ హాల్‌లో ఎల్‌బీ కళాశాల జాతీయ సేవా పథకం వారం రోజుల ప్రత్యేక శీతాకాల శిబిరం (శనివారంనుంచి ఈనెల 11వరకు)ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ అధ్యక్షతన నిర్వహిస్తున్న కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతీ ఒక్క వాలంటీర్ స్వచ్ఛ సైనికులుగా పనిచేయాలన్నారు. క్రమశిక్షణతో షెడ్యూల్ ప్రకారం టార్గెట్ పూర్తి చేయాలన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ జాతీయసేవా పథకానికి జాతీయస్థాయి గుర్తింపురావడంలో మీ రక్తదాన శిబిరాలు, క్లీన్ అండ్ గ్రీన్, ప్లాస్టిక్ ఏరివేత, కోవిడ్ సమయంలో చేసిన సేవలు ముఖ్య భూమిక వహించాయి అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన డాక్టర్ ఈసం నారాయణ మాట్లాడుతూ వారం రోజుల రపత్యేక శిబిరంలో ప్రతీ ఒక్క వాలంటీర్ క్రమ శిక్షణతో ముందుకు పోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ లలిత, డాక్టర్ రాఘవేందర్‌రావు, డాక్టర్ శ్రీనివాస్ 130మంది ఎల్‌బీ కాలేజీ వాలంటీర్లు పాల్గొన్నారు.

## శాయంపేట టీఆర్ఎస్ శ్రేణులకు ధన్యవాదాలు

**ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

**శాయంపేట, నవంబరు5, ప్రభాతవార్త:**



మునుగోడు ఉప ఎన్నికలలో తెరాస అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ గతనెలరోజులుగా శ్రమించిన తెరాస మండల నాయకులకు,కార్యకర్తలకు అన్నిస్థాయిల్లో పార్టీశ్రేణులకు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శనివారం ధన్యవాదాలు తెలిపారు. తెరాస పార్టీ ఆదేశాల మేరకు తనతోపాటు శాయంపేట మండలం నుంచి వచ్చిసోలిపురం, చొల్లేడు పరిధిలోని పలు గ్రామాల్లో పెద్దఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించిన త నాయకులకు, ప్రజాప్రతినిధులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ సాగిసు_్న పాలనను అక్కడి ప్రజలకు వివరించి పార్టీ గెలుపుకోసం పనిచేశారని అభినందించారు. తెరాస చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే ప్రభాకర్‌రెడ్డి విజయానికి దోహదపడనున్నాయని పేర్కొన్నారు. తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం తథ్యమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఈసందర్భంగా ధీమా వ్యక్తంచేశారు

## అవినీతి నిర్మూలనతోనే దేశాభివృద్ధి సాధ్యం సీపీ తరుణ్‌జోషి

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**



అవినీతి నిర్మూలనతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని సీసీ తరుణ్‌జోషి అన్నారు. శనివారం ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని కేంద్ర విజిలెన్స్ కమీషన్ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హనుమకొండ రిజినల్ ఆఫీస్‌లో విజిలెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశం కోసం అవినీతిరహిత భారతదేశం అంశంపై విజిలెన్స్ అవర్నెస్ 2022 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారతదేశ అభివృద్ధి ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యత ఎంతైనా ఉందన్నారు. అవినీతి అక్రమాలకు తావు లేకుండా నాణ్యత ప్రమాణాలతో చేపట్టే పనులతో దేశాభివృద్ధి సాధ్యమవతుందన్నారు. దేశ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. అవినీతి రహిత భారతదేశ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కంకణబద్దులై ఉండాలని సూచించారు. అనంతరం హనుమకొండ చౌరస్తా నుండి పబ్లిక్ గార్డెన్ వరకు ఉద్యోగులతో వాక్ థాన్ ర్యాలీని సీపీ జెండా ఊపి ప్రారంభించారు.

## పాపయ్యపేటలో ఆరోగ్య శిబిరం

**చెన్నారావుపేట, నవంబర్ 5, ప్రభాతవార్త**



మండలంలోని పాపయ్యపేట గ్రామంలో శనివారం ఆరోగ్య అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్తులు తరలివచ్చారు. హెచ్ఐవి, ఏయిడ్స్, సు:ఖ వ్యాదులు, క్షయ తదితర వ్యాదులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా రిసోర్స్ పర్సన్ కే.జ్యోతి మాట్లాడుతూ సు:ఖ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ వంటివి ప్రాణాంతక వ్యాదులు అన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. అంతేగాక ప్రాథమిక స్థాయిలోనే వాటిని గుర్తించి మెరుగైన వైద్య సేవలు పొందాలన్నారు. దీనిపై వివిధ స్వచ్చంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, యువకులు ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఉప్పరి లక్ష్మి, ఉపసర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ ప్రసాద్, సంస్థ జోనల్ సూపర్‌వైజర్ కుమారస్వామి, లింగన్న, వైద్య సిబ్బంది, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## బాదితురాలికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**నల్లబెల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త**



నల్లబెల్లి మండలంలోని మేడపల్లి గ్రామానికి చెందిన ఆకారపు సమ్మక్క నివాస గృహం నిప్పంటుకొని కాలిపోగా మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం మేడపల్లి ఎంపిటిసి అచ్చమ్మ- మోహన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు వంగర వెంకన్న వారి ఆధ్వర్యంలో ఐదు వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వజ్జ సుజాత, కొమురయ్య, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆవులరనీల్, సోషల్ మీడియా ఇంచార్జి మంద చింటు, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆవుల ఐలయ్య, అనంతగిరి ఏకాంబరం, నర్సయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని భలోపేతం చేయాలి

**దుగ్గొండి, నవంబర్ 5, ప్రభాతవార్త**



గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని భలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలని ఎంసిపిఐయు జిల్లా నాయకులు నాగెల్లి కొమురయ్య అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో శనివారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలోని ముజోఫర్ నగరంలో నవంబర్ 12 నుంచి 15 వరకు ఎంసిపిఐ(యు) ఐదో జాతీయ మహాసభలు జరుగుతాయన్నారు. ఈ మహాసభలకు 14 రాష్ట్రాల నుండి ఎంసిపిఐ(యు) ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలివెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో తడుక కౌసల్య, నాగెల్లి భాస్కర్, దండు సారయ్య, సుదర్శన్‌రెడ్డి, ఎలకంటి చిన్న ఎల్లయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బంతి తోటలో క్షేత్రీయ ప్రదర్శన

**దుగ్గొండి, నవంబర్ 5, ప్రభాతవార్త**



మండలంలోని తొగర్రాయి గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న ఉద్యానవన పంటల్లో హన్మకొండ చైతన్య డీమ్డ్ వ్యవసాయ యూనివర్సిటి కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులు క్షేత్రీయ ప్రదర్శన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి చిలువేరు దయాకర్ మాట్లాడుతూ రైతులు చేసే ఉద్యానవన పంటలు, పత్తి, మొక్కజొన్న, పసుపు, మిర్చి, బొప్పాయి, బంతి, క్యాబేజి, క్యాలీ ఫ్లవర్ తోటలపై విద్యార్థులకు అవగాహన పరిచారు. పంటల్లో వచ్చే చీడ పీడల గురించి వివరించారు. దిగుబడులు సాగు సాగు పద్ధతులపై విద్యార్థులకు తెలియపరిచారు. రైతుల మెలుకువలను పంటలు సాగు చేయు విధానం వివరించారు. ప్రొఫేసర్లు సుమ, దినకర్, కవిత, ప్రియదర్శిని, సర్పంచ్ ఒడేటి తిరుపతిరెడ్డి, ఏఈవోలు మౌనిక, మదు, రైతులు పాల్గొన్నారు.




# మార్కెట్ గోదాములో బియ్యం ఎగుమతులు దిగుమతులు జరపాలి

### టీఆర్ఎస్‌కేవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం

*నర్సంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త*



నర్సంపేట వ్యవసాయ గ్రేన్ మార్కెట్ యార్డులో ఉన్న ప్రభుత్వ గోదాములలో బియ్యం ఎగుమతి దిగుమతి క్రయ విక్రయాలు జరిగేవిధంగా చూడాలని తెలంగాణ ఆల్ అమాలి వర్కర్ యూనియన్ (టిఆర్ఎస్‌కేవి) అనుబంధ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడంతో కార్మికులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. టిఆర్ఎస్‌కేవి రాష్ట్ర నాయకురాలు నల్ల భారతి, జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, హమాలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి లక్ష్మీనారాయణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి గుండెబోయిన కొమురయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాలడుగుల రమేష , హమాలీ సంఘం డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, నాయకులు బిక్షపతి, రాములు, మల్లయ్య, భారతి, రవి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

*నెక్కొండ, నవంబర్ 5, ప్రభాతవార్త*



క్రీడలతో యువతకు దేహదారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం, స్నేహభావం పెంపొందుతుందని నెక్కొండ సొసైటి చైర్మన్ మారం రాము అన్నారు. ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ఫైనల్‌కు చేరింది. ఈ సందర్భంగా వారికి సొసైటి చైర్మన్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆటలను నిర్వహించిన యాజమాన్యానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా ఎన్నో ఆటల పోటీలను మీ ఆధ్వర్యంలో నిర్వహించుకుంటూ ముందుకు సాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ హతిరాం, పబ్లిక్ ప్రాజిక్యూటర్ అబ్దుల్ నబీ, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ సొసైటి చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, తాటిపెల్లి శివకుమార్, దాసరి శ్రీనివాస్, తోట క్రిష్ణ, తెరాసా టౌన్ యూత్ అధ్యక్షులు బొడ్డుపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*నెక్కొండ, నవంబర్ 5, ప్రభాతవార్త*

మండలంలోని అమీన్‌పేట గ్రామ సర్పంచ్ గరికపాటి హనుమంతరావు సతీమణి భూలక్ష్మి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా శనివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల నాయకులు, నెక్కొండ ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ ప్యాక్స్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, సంగాని సూరయ్య, తాటిపెల్లి శివకుమార్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఇతర ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# వామపక్ష కమ్యూనిస్టు బహుజన శక్తులు ఏకం కావాలి

*నర్సంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త*

వామపక్ష కమ్యూనిస్టు బహుజన శక్తులు ఏకం కావాలని ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అన్నారు. శనివారం మదన్నపేట ఎంసిపిఐ(యు) జాతీయ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి మతోన్మాద హిందు ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా దేశంలోని వామపక్ష కమ్యూనిస్టు బహుజన శక్తులన్నీ ఏకతాటిపైకి రావాలసిన సమయం ఆసన్నమైందన్నారు. దేశంలో రోజు రోజుకు బిజెపి ఆగడాలు పెరిగిస్తున్నాయని, వామపక్ష ప్రజాతంత్ర హక్కుల సంఘాల నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. దేశంలోని వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యతకు ఎంసిపిఐ(యు) శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని ఈ జాతీయ మహాసభల్లో వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యత ద్యేయంగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. మహాసభల విజయవంతాన్ని కాంక్షిస్తూ నేడు నర్సంపేట పట్టణంలో భారీ మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మోటర్ సైకిల్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, గ్రామ పార్టీ కార్యదర్శి అనుముల రమేష్, మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య, గుర్రం రవి, ఆకుల రాజేందర్, కేశెట్టి శ్రీనివాస్, కందికొండ సాంబయ్య, మొలుగూరి ఐలయ్య, వక్కల రాజమౌళి, దానం రాజయ్య, కేశెట్టి పెద్ద సాంబయ్య, గాదగోని బాబు తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు అండ: ఎమ్మెల్యే పెద్ది

*నర్సంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త*

సరైన ఆరోగ్యం చేయించుకోలేని నిరుపేద అనారోగ్య బాదితులకు సీఎం ఆర్ఎఫ్ పథకం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గంలోని 90మంది లబ్ధిదారులకు రూ.30లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపత్కాలమందు మనకు తోడుగా ఉన్న వ్యక్తి మన ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. పేద వర్గాల ప్రజలు అనారోగ్య కారణం వల్ల వివిధ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేసుకొని అప్పుల పాలైన ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణి చేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఎంతో కొంత ఆర్థిక సహాయాన్ని మన తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ దేశంలో సీఎం రిలీఫ్ ఫండ్ నగదు విషయంలో గానీ సంఖ్య పరంగా గానీ ఎక్కువ మొత్తంలో ఇచ్చిన ఘనత ఒక్క తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు విషయంలో మన నర్సంపేట నియోజకవర్గం మూడో స్థానంలో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్దించిన తర్వాత నర్సంపేట నియోజకవర్గంలో ఇప్పటి వరకు సీఎం రిలీఫ్‌ఫండ్ పథకం ద్వారా 36 కోట్ల రూపాయల పైచిలుకు చెక్కులను అందచేయడం జరుగుతందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్, ఓడీసీఎంఎస్ చైర్మన్, జడ్పి కోఆప్షన్, ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.



# ఫర్టిలైజర్ షాపులను ప్రారంభించిన ఎమ్మెల్యే

*ఖానాపురం, నవంబర్ 5, ప్రభాతవార్త*

మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెని వారి ఫర్టిలైజర్ షాపును నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా ఎదగాలని ఎఫ్‌టివో భవిష్యత్ విధి విధానాలను సంఘ సభ్యులతో చర్చించారు. రైతులకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కేసిఆర్ ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, జడ్పిటిసి బత్తిని స్వప్నశ్రీనివాస్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మివెంకటరామ్‌నర్సయ్య, ధర్మరావుపేట సర్పంచ్ పూర్ణచందర్, ఎఫ్‌టివో కంపెని చైర్మన్ నడిపెల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ పూర్ణచందర్‌లతో పాటు అధికారులు, సంఘ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# మున్నూరుకాపు సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నిక

*దుగ్గొండి, నవంబర్ 5, ప్రభాతవార్త*

మున్నూరుకాపు సంఘం నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా దానం వెంకటయ్యను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బొబ్బిరోనిపల్లి గ్రామంలో శనివారం మున్నూరుకాపు సంఘం సమావేశం జరిగింది. ఉపాధ్యక్షులు మొట్టె ఐలయ్య, రాములు, జనరల్ సెక్రటరి నరేష్, జాయింట్ సెక్రటరి లక్ష్మణ్, అనిల్, రాజయ్య, బీరం నర్సయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరి నర్సింహస్వామి, కోశాధికారి నాగరాజు, కార్యవర్గ సభ్యులు చంద్రయ్య, లింగయ్య, నూనె మహేందర్, ఐలయ్యలను ఎన్నుకున్నారు. సర్పంచ్ కమలాకర్, పైడయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. సంఘం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. నా ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# వరికి మద్దతు ధర రూ.2500 చెల్లించాలి

*చెన్నారావుపేట, నవంబర్ 5, ప్రభాతవార్త*

వరి పంటకు మద్దతు ధరగా ప్రభుత్వం ఒక్కో క్వింటాకు, రూపాయలు 2500 చొప్పున చెల్లించాలని ఎంసిపిఐయు మండల నాయకులు జన్ను రమేష్ అన్నారు. ఈ మేరకు ఎంసిపిఐయు ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ బన్సిలాల్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అకాల వర్షాలు, తెగుళ్ల మూలంగా పంటలకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఈ క్రమంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం మద్దతు ధర రెట్టింపు చేసిందన్నారు. అలాగే వరి కోత పనులు ప్రారంభం అవుతున్నందున ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలు చేయాలన్నారు. అసైన్డ్ లావని భూములకు పట్టాలు ఇవ్వాలని ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్‌లు కట్టివ్వాలని పేర్కొన్నారు. అలాగే అకాల వర్షాలతో పత్తి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నందున ప్రభుత్వం సర్వే చేపట్టి ఆదుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐకేఎఫ్ నాయకులు, నాగెల్లి కొమురయ్య, బుర్రి శ్రీను, రాజిరెడ్డి, అచ్యానాయక్ తదితరులు ఉన్నారు.

# నర్సరీ కేంద్రాలపై దృష్టిపెట్టాలి

*చెన్నారావుపేట, నవంబర్ 5, ప్రభాతవార్త*

నర్సరీ కేంద్రాల నిర్వాహణపై గ్రామపంచాయతీలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇన్‌చార్జి ఎంపిడివో ప్రకాష్ అన్నారు. మండలంలోని కోనాపురం తిమ్మరాయినిపహాడ్ గ్రామాలను శనివారం సందర్శించారు. ఆయా గ్రామపంచాయతీలలో రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించి వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు తెలుసుకున్నారు. గ్రామాల్లో ఉన్నటువంటి నర్సరీ కేంద్రాలకు వెళ్లి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ వచ్చే జూన్ కల్లా నర్సరీ కేంద్రాలను శుభ్రం చేసుకోవాలన్నారు. గ్రీన్ ప్లాన్‌లో వచ్చిన మొక్కల డిమాండ్‌ను బట్టి వాటిని ఎంపిక చేయాలన్నారు. ప్రధానంగా రైతులకు వ్యవసాయ భూములకు అవసరమయ్యేలా కాగా వ్యవసాయ భూములను ప్రధానంగా ఎంపిక చేసుకొని రైతులకు వ్యక్తిగతంగా మొక్కల నిర్వాహణపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే పండ్ల తోటలు, ఆయిల్ ఫామ్ మొక్కలు, ప్లాట్ ఫౌండేషన్‌పై దృష్టి సారించాలన్నారు. రాజు, మమత తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీపీఎస్ వెంకటాపూర్‌లో ఇంద్రజాల ప్రదర్శన

### మూఢనమ్మకాలు నమ్మరాదు అంతా సైన్స్‌మయం

### ప్రముఖ జాతీయ స్థాయి మెజీషియన్ మార్త రవి

*వెంకటాపూర్, నవంబర్ 5, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి మెజీషియన్ మార్త రవి శుక్రవారం ఇంద్రజాల ప్రదర్శన చేశారు. వెంకటాపూర్ గ్రామానికి చెందిన మెజీషియన్ మార్త రవిని ప్రదర్శన ఇవ్వాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం కోరగానే ఆయన స్పందించి సుమారు రెండు గంటల పాటు ఇంద్రజాలం ప్రదర్శన జరిపారు. ప్రధానంగా గణితం లో ఎక్కాలు, కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగాహారాలు సులభంగా నేర్చుకునే మెళకువలను విద్యార్థులకు మేజిక్ ద్వారా బోధించారు. తెల్ల కాగితాలను డాలర్లుగా మార్చడం, అగ్గిపెట్టలోని పుల్లలను మాయడం చేయడం, చిత్తుకాగితాలపై నెయ్యిపోసి మంటలను సృష్టించడం, గాలిలో నుండి విభూది సృష్టించడం, త్రాడును కట్టింగ్ చేయడం, పది రూపాయల నోటును వంద రూపాయలుగా మార్చడం వంటి పలు ఆసక్తికరమైన ప్రదర్శనలు చేసి విద్యార్థులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేశారు. ప్రతి ప్రదర్శనలో విద్యార్థులకు ఆ మేజిక్‌కు సంబంధించి అందులో దాగి ఉన్న టెక్నిక్‌లను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా మార్త రవి మాట్లాడుతూ మంత్రాలు, తంత్రాలు, మాయలు, దయ్యాలు, భూతాలు లేవని అన్నారు. ప్రజలు మూఢ నమ్మకాలను నమ్మరాదని, అంతా సైన్స్ మయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, ఉపాధ్యాయులు నూనె ప్రవీణ, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎస్ఈఎస్ఏ డిస్ట్రిక్ట్ ఫోరం నూతన కమిటి

*ములుగు, నవంబర్ 5, ప్రభాతవార్త :*

పాఠశాల విద్యాశాఖ స్టాఫ్ అసోసియేషన్ డిస్ట్రిక్ట్ ఫోరం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్, కార్యదర్శి పోలు రాజు, ఎన్నికల అధికారి మహేందర్, కుమారస్వామిల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్ మాట్లాడుతూ టీఎన్జీవో సంఘం 75 ఏళ్ల చరిత్ర కలిగిన సంఘమని అందులో అందరూ భాగస్వాములు కావడం సంతోషకరమని తెలిపారు. ఉద్యోగులు ఏ సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని అన్నారు. అలాగే నూతనంగా ఎన్నికైన విద్యాశాఖ ఫోరం బాధ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని, హన్మకొండ, జనగామ, మహబూబాద్ జిల్లాల బాధ్యులు రాజేశ్వర్, రవిబాబు, పవన్ బాబు, నూరుద్దీన్, ఫక్రుద్దీన్ అహ్మద్ హాజరుకావడం జరిగింది. అనంతరం నిర్వహించబడిన ఎన్నికల్లో ములుగు జిల్లా టీఎన్జీవో విద్యాశాఖ అధ్యక్షులు ఎండీ. గౌసోద్దీన్, ప్రధానకార్యదర్శిగా మాలోతు రమేష్, అసోసియేట్ అధ్యక్షులుగా టి. రవీందర్, కోశాధికారిగా సముద్రాల కిరణ్, ఉపాధ్యక్షులుగా కిరణ్ కుమారి, జాయింట్ సెక్రటరీగా మల్లికార్జున్, పబ్లిసిటీ సెక్రటరీగా మీర్జా ఫిరాసత్ హసన్, ఈసీ మెంబర్లుగా జి. మల్లికార్జున్, నరేష్‌లను ఎన్నుకోవడం జరిగింది.




# ప్రతీ ఒక్కరు ట్రాఫిక్‌రూల్స్ పాటించాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు5, ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాటి నివారణ కొరకు



స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ అల్లె రాఘవేందర్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సెంటర్ వెహికల్ అండర్‌పాస్ వద్దనేషనల్ హైవే అథారిటీతో కలిసి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం జరిగింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ రోడ్డుపై బైక్‌పై ప్రయాణించే ప్రతీ వాహనదారుడు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనానికి సంబంధించిన సరియైన పత్రాలు కలిగి ఉండి క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. అతివేగం ప్రమాదకరమని, హెల్మెట్ లేకుండా బైక్ నడపరాదని, హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, ఒకవేళ మద్యంతాగివాహనంతో పట్టుబడినట్లయితే వెహికల్ సీజ్‌చేయడం ఖాయమన్నారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు బైక్ ఇవ్వవద్దని, ఇచ్చినట్లయితే బైక్‌సీజ్‌చేసి బైక్ యజమానిపై కేసునమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

*జఫర్‌గఢ్, నవంబరు5, ప్రభాతవార్త:*

ధాన్యం కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు అన్నారు. శనివారం జఫర్‌గఢ్ మండలంలోని తెలుగు కోణాచలం తమ్మడపల్లి జి, ఓబులాపూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలుకేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర రావాలంటే ఖచ్చితంగా ప్రభుత్వం



ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవాలని, దీనివలన రైతుకు మద్దతు ధర లభిస్తుందన్నారు. సకాలంలో రైతులకు ధాన్యం డబ్బులు సైతం వారి అకౌంట్‌లో జమచేయడం జరుగుతుందన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గాదెపాక అనిత సుధాకర్‌బాబు, స్వప్న, పొన్నాల జ్యోతి నాగరాజు, అన్నెపు పద్మ అశోక్, నీరజారెడ్డి, జైపాల్‌రెడ్డి, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# మల్ల సిద్దిరాములును పరామర్శించిన నాగపురి కిరణ్

*బచ్చన్నపేట,నవంబరు5, ప్రభాతవార్త:*

మండలంలోని కొన్నె ఎంపీటీసీ భర్త మల్ల సిద్దిరాములుకు హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో గుండెకు శస్త్రచికిత్స చేసుకోగా వారిని ఆస్పత్రిలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ పరామర్శించారు. సిద్దిరాములును ధైర్యంగా ఉండాలని తెలిపారు. వారితోపాటు పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్ గౌడ్, బడెకోలు శ్రీనివాస్‌రెడ్డి, తేలుశ్రీనివాస్, ఉదయ్‌కుమార్ ఉన్నారు.



# ములుగు వార్త

# మార్త రవిని సన్మానించిన ఉపాధ్యాయులు

### కృతజ్ఞతలు తెలిపిన హెచ్.ఎం సలేంద్రం

*వెంకటాపూర్, నవంబర్ 5, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ మెజీషియన్ మార్త రవిని ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయ బృందం శుక్రవారం శాలువా కప్పి మెమొంటో



అందజేసి ఘనంగా సత్కరించారు. విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించడం, మూఢనమ్మకాలను పారద్రోలడం, సైన్స్ పట్ల ఆసక్తిని రేకెత్తించేందుకు ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం మెజీషియన్ రవిని కోరగానే ఆయన స్పందించి పాఠశాలలో సుమారు 2 గంటల పాటు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం ఆయనను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నూనె ప్రవీణ, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐ , కానిస్టేబుల్స్ ప్రిలిమ్స్‌లో అర్హులైన వారికి ఉచిత శిక్షణ అందించాలి

### ఆదివాసీ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుచ్చయ్య

*ఏటూర్‌నాగారం, నవంబర్ 5, ప్రభాతవార్త:*

ఎస్ఐ , కానిస్టేబుల్స్ ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన ఉమ్మడి



వరంగల్ జిల్లాలోని ఎస్టీ అభ్యర్థులకు శారీరక దారుఢ్య (పీఈటి) పరీక్షలు మరియు మెయిన్స్ పరీక్షలపై ఉచిత శిక్షణ అందించాలని కోరుతూ ఆదివాసీ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం మరియు సంస్కృతిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుచ్చయ్య మంకిడి బుచ్చయ్య శనివారం ప్రాజెక్టు అధికారి అంకింత్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలో ఐటీడీఏ ద్వారా వైటీసీ ఏటూర్‌నాగారం, జాకారంలో శిక్షణ పొందిన అభ్యర్థులు 75 శాతం ప్రిలిమ్స్‌లో అర్హత సాధించారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నల్లెబోయిన సమ్మయ్య, జబ్బ రవి, అన్నవరం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన డీఈఈ హుస్సేన్‌నాయక్

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు5, ప్రభాతవార్త:*

స్టేషన్‌ఘన్‌పూర్ సబ్‌డివిజన్ విద్యుత్‌శాఖ డీఈఈ ఎం హుస్సేన్ నాయక్ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు సింగరాజుపల్లిలో పర్యటిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును డీఈఈ హుస్సేన్‌నాయక్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందచేశారు.

# యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎర్రబెల్లి



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
యువత విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలో ముందుండాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మం త్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం హనుమకొండ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో వంశీ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా హాజరై, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంశీ రెడ్డి ఫౌండేషన్ ద్వారా వాగ్దేవి కళాశాలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అర్హత గల పేద విద్యార్థులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో మొత్తం 18 కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. ఈ కంపెనీల ద్వారా సుమారు 359 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారన్నారు. ఫార్మా, ఐటి, ఇండస్ట్రీయల్, ఫైనాన్స్ ఇలా అనేక రంగాల్లో ఉద్యోగ అవకాశం కల్పిస్తారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ కొరకు జాబ్ మేళాలో పాల్గొని ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఆయా కంపెనీలకు అభినందిందనలు తెలిపారు.

# ఆధార్‌కార్డు అనుసంధానం చేసుకోవాలి



## జిల్లా కలెక్టర్ శివలింగయ్య

**జనగామ టౌన్, నవంబరు5, ప్రభాతవార్త:**
జిల్లాలోని పౌరులందరూ తప్పనిసరిగా ఆధార్‌కార్డును అనుసంధానం చేసుకోవాలని జిలా ్ల కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. శనివారం జనగామ కలెక్టర్ చాంబర్‌లో ఆధార్‌కార్డు అనుసంధానం పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పౌరులందరు తప్పనిసరిగా ఆధార్‌కార్డును అనుసంధానం చేసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నా వివిధ సంక్షేమ పథకాలు, పౌరసేవలు పొందాలనే వారు ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని కోరారు. పదిసంవత్సరాల కంటే ముందు కార్డుపొందిన వారంతా యుఐడీఏఐ ఆదేశాల ప్రకారం సంబంధిత పాత్రలతో ఆధార్ నమోదు కేంరదాలను సంప్రదించాలని సూచించారు. ఈఅప్‌డేట్ ప్రక్రియకు సంబంధించిన తగిన చర్యలు తీసుకోవాలని మీసేవా ఈ డి స్ట్రిక్ట్ మేనేజర్ దుర్గారావును కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూర్ అలీ, ఈడీఎం దుర్గారావు, దేవాసింగ్ పాల్గొన్నారు.

# జిల్లా వైద్యాధికారులతో పీవో సమీక్షా సమావేశం

## గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాల ఏర్పాటు.. విద్యార్థుల ఆరోగ్య స్థితిపై ఆరా



**ఏటూర్‌నాగారం, నవంబర్ 5, ప్రభాతవార్త:**
స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి అంకిత్ ములుగు జిల్లా వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాల ఏర్పాటు, ఆశ్రమ పాటశాలలో అ ంగన్‌వాడీ కేంద్రాలు, కళాశాలలోని విద్యార్థుల ఆరోగ్య స్థితి గతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మలేరియా, డెంగ్యూ జ్వరాల వివరాలు, ముందస్తు జాగ్రత్త చర్యలు మరియు సబ్ సెంటర్ల పరితీరుపై, ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల ఇమ్యునైజేషన్ వ్యాక్సిన్‌ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో డా. క్రాంతి కుమార్, ఏటూనాగారం సీహెచ్‌సీ సూపరిండెంట్ సురేష్ కుమార్, ములుగు డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో, వితిన్ కుమార్, ఎన్‌సీడి ప్రోగ్రాం అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీసీహెచ్ ప్రోగ్రాం అధికారి మృధుల అరుణ్, డా. రవీంధర్‌లు పాల్గొన్నారు.

# నేడు ఆరోగ్య శాఖామంత్రితో టెలికాన్ఫరెన్సు

## జిల్లా వైద్య శాఖాధికారి హరీష్‌రాజ్

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:**



జిల్లా వ్యాప్తంగా ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, నేడు 11:30 ని॥లకు పనులు పూర్తి చేసుకొని 12:00 గం॥లకు వైద్య ఆరోగ్య శాఖామంత్రితో నిర్వహించే టెలికాన్ఫరెన్సులో పాల్గొనాలని జిల్లా వైద్య శాఖాధికారి హరీష్‌రాజ్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కాన్ఫరెన్సుకు వైద్యారోగ్య సిబ్బంది, అధికారులు హాజరు కావాలన్నారు. అదేవిధంగా ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు సబ్‌సెంటర్లో ఉండాలన్నారు.

## వ్యవసాయ మార్కెట్‌లో

# అత్యధిక ధరపలికిన పత్తి

## క్వింటాల్‌కు రూ.9010



**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు5, ప్రభాతవార్త:**
డివిజన్‌కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు శనివారం 25క్వింటాళ్లపత్తి రాగా అందులో వర్ధన్నపేట మండలంలోని రామారం గ్రామానికి చెందిన బి.ఉప్పలయ్య అనే రైతు తీసుకవచ్చిన ఒక క్వింటాల్ 5కిలోల పత్తిని సౌజన్యట్రేడర్స్ వారు కొనుగోలు చేయగా గరిష్టంగా ధర రూ.9010లకు అత్యధిక ధర పలికిందని మార్కెట్‌చైర్మన్ గుజ్జరి రాజు తెలిపారు. మార్కెట్‌లో పత్తి అత్యధికంగా ధర పలకడం వల్ల యార్డుకు వచ్చిన రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్ ప్రారంభం నుంచి ఇదే అత్యధిక ధర పలకడం ఆనందంగా ఉందన్నారు. రైతులు మధ్యదళారుల చేతుల్లో మోసపోకుండా పత్తిని నేరుగా మార్కెట్‌యార్డుకు తీసుకవచ్చి అత్యధిక ధర పొందాలని చైర్మన్‌రాజు కోరారు.కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది, హమాలీలు, దడువాయిలు, రైతులు పాల్గొన్నారు.

### ఎంసిపిఐయు ఐదవ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**నల్లబెల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త**
ఎంసిపిఐయు ఐదవ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన దామ సాంబయ్య మాట్లాడుతూ 38 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఎంసిపిఐ(యు) పార్టీ అంచలంచెలుగా దేశవ్యాప్తంగా విస్తరించి నవంబర్ 12 నుండి 15 వనరే బీహార్ రాష్ట్రంలో ముజాఫర్‌పూర్‌లో జాతీయ ఐదవ మహాసభలు జరుపుకుంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీవీవీవీ జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, అణగారిన వర్గాల మండల నాయకులు పరికి కోర్నేల్ తదితరులు పాల్గొన్నారు.

# తండాలను పంచాయితీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

## మంత్రి ఎర్రబెల్లి,సత్యవతి రాథోడ్

**పెద్దవంగర,నవంబర్ 05,ప్రభాతవార్త**
గిరిజనుల ఎన్నో ఏండ్ల కల తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చిన ఘనత సీయం కేసీఆర్‌దేనని గ్రామీణ అభివృద్ధి శాఖ అండ్ పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌లు అన్నారు.శనివారం మండల కేంద్రంతోపాటు బంగారు చెలిమి తండలలో ఐకేపి,సొసైటి అధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.అంతకుముందు మంత్రులను పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తండాలో ఉన్నా ప్రజల అభివృద్దే లక్ష్యంగా తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనన్నారు.తండాలలోని ప్రజలు వారి తండాలను వారు అభివృద్ధి చేసుకునే దిశగా తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చి నేరుగా వారి గ్రామ పంచాయితీ ఖాతాల్లో నిధులను ప్రభుత్వం జమ చేస్తుందని,ఈ నిధులతో తండాల్లో కావాల్సిన సౌకర్యాలను కల్పించుకుంటున్నారని వారు వివరించారు.రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పోందలన్నారు.రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలేత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు.

**బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దు..**

బీజేపీ నాయకుల అసత్య ప్రచారాలను నమ్మి మోసపోవద్దని రైతులను కోరారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డకా వ్యవసాయ రంగానికి సాగునీరు పుష్కలంగా ఇస్తున్నామన్నారు.రైతుల శ్రేయస్సు కోసం రాష్ట ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు.బీజేపీ రైతు వ్యతిరేక ప్రభుత్వమని,ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు ఉన్నా నేపథ్యంలోనే సాగుచట్టాలను వెనక్కి తీసుకుందన్నారు.పార్టీలతో సంబంధం లేకుండా సబ్బండ వర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదని వెల్లడించారు.గ్రామీణ కుల వృత్తులను చేయుతను అందిస్తున్నదని తెలిపారు.బీజేపీ,కాంగ్రెస్ పార్టీలతో ఎలాంటి ప్రయోజనం లేదని విమర్శించారు.బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాల్లో రైతుబంధు,రైతుభీమా,నిరంతర విద్యుత్ ఇవ్వండన్నారు.రైతు పండించిన వడ్లను కోనాలని ఢీల్లి దాకా వెళ్లి మొత్తుకున్న కొనడానికి చేతకాని వారు వందల కోట్ల రుపాయాలు సంచుల్లో పట్టుకుని ఎమ్మెల్యేలను కోనేందుకు వస్తున్నారని దుయ్యపెట్టారు.

**అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు...**

ప్రభుత్వం ఏర్పడిన 8ఏండ్ల కాలంలో ఎలాంటి పైరవీలకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పంఛన్లు అందజేస్తున్నామన్నారు.గతంలో 60 ఏండ్లు నిండిన వారికి పింఛన్లు అందజేయగా ఇప్పుడు సీఎం కేసీఆర్ ఎంతో అలోచించి 57 సంవత్సరాలు నిండిన వారికిసైతం పంఛన్లు అందజేస్తుందన్నారు.పంఛన్లకు అర్హులుగా ఉండి పింఛన్ రానివారు ఎవరైనా ఉంటే నేరుగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అధికారులు అందుకు సహాకరించి అర్హులైన లబ్ధిదారులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ డేవిడ్,సర్పంచ్‌లు ధారవత్ పద్మదేవేందర్,వెనుకదాసుల లక్ష్మీరామచంద్రయ్య శర్మ,ఎంపిపి ఈదురు రాజేశ్వరీఐలయ్య.జడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మాయిసుధీర్‌బాబు,ఎంపిటిసి శ్రీనివాస్,సౌజన్యనగేష్,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,డిఆర్డిఏ సన్యాసయ్య,ఆర్డీవో రమేష్,తహాశీల్దార్ రమేష్‌బాబు,ఎంపిడివో వెణుగోపాల్ రెడ్డి,మండల ప్రత్యేక అధికారి ఖుర్షిద్,పిడి వెంకట్, మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,మండల అభివృద్ధి కమిటి చైర్మన్ రామచంద్రయ్య శర్మ,జిల్లా నాయకులు నేహ్రూనాయక్, సోమనిర్శంహరెడ్డి, సుధిర్‌బాబు, సోమరెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి, సంజయ్ కుమార్, లింగమూర్తి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడులో బీజేపీ గెలుపు లాంఛనమే



**..రాజగోపాల్ రెడ్డి అభివృద్ధి, బీజేపీ నిజాయితీ గెలిపిస్తుంది**

**..మునుగోడు ఉప ఎన్నిక రాష్ట్రంలో 20.20 మ్యాచ్ లా మారింది.**

**..వరంగల్ తూర్పు బీజేపీ ఇంచార్జి, హుజురాబాద్ ప్రభారీ కుసుమ సతీష్‌బాబు**

*వరంగల్ నవంబర్ 5(ప్రభాతవార్త):*

మునుగోడులో బీజేపీ అభ్యర్థి కొమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపు లాంఛన ప్రాయమేనని వరంగల్ తూర్పు బీజేపీ ఇంచార్జి, హుజురాబాద్ ప్రభారీ కుసుమ సతీష్ బాబు అన్నారు. శనివారం అయన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ను మర్యద పూర్వకంగా కలిసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్‌గోపాల్ రెడ్డి తీసుకు వచ్చిన ఉప ఎన్నిక మునుగోడు అభివృద్ధికి, ఒక మండలం ఏర్పాటుకు, మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వృద్ధాప్య పిచన్లు, ఒకటో తారీకు ఉద్యోగులకు జీతాలు ఖాతాలలో జమచేయడానికి ఉపయోగ పడిందని అన్నారు. రాజగోపాల్ లాగా ఇతర పార్టీలలో గెలిచి టిఆర్ఎస్ కండువా కప్పుకుని ఉంటే మంత్రి అయ్యేవాడని కానీ మునుగోడు ఇంతగా లభివృద్ధి అయ్యేది కాదని అన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే గెలిస్తే అభివృద్ధి జరగడం లేదని రాజీనామ చేస్తే అభివృద్ధి జరుగుతుందని ఇప్పటివరకు జరిగిన ఉప ఎన్నికలు ప్రజలను అప్రమత్తం చేస్తున్నాయన్నారు. అన్ని రాష్ట్రాలను మునుగోడు వైపు చూసేల చేశాదని రాజ్‌గోపాల్ రెడ్డికి నియోజక వర్గ ప్రజలు వందనాలు తెలుపుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనాయకులు కలిసి వందల కోట్ల ధనాన్ని ఎదజల్లినా బిజెపి పై ఎన్నో తప్పుడు ప్రయారాలు చేసినా మిజెపి గెలుపును అద్దుకోలేక పోయారని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి అధిస్టానం ఆదేశాల మేరకు కొయ్యల గూడెం ఎన్నికల ఇంచార్జిగా నియమించిన నాటి నుండి ఓటింగ్ పూర్తయ్యే వరకు ఎంతో శ్రద్ధగా క్రమశిక్షణతో అహోరాత్రులు శ్రమించి పార్టీకోసం పని చేస్తూ ఇంచార్జీలుగా పని చేసిన వరంగల్ తూర్పు నియోజకవర్గం, కోయ్యగూడెం స్థానిక నాయకులు ప్రజలకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మంచి మెజారిటీతో మునుగోడులో గెలుస్తున్నామని ఇదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ నాయకత్వంలో, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ నేతృత్వంలో ముందుకు వెల్దామని అన్నారు.

# కమర్షియల్ సర్వే వేగవంతంగా పూర్తి చేయాలి

**-అనుమతి లేకుండా చెట్లు నరికితే కఠిన చర్యలు**

**-అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయండి**

**-నగర మేయర్ గుండు సుధారాణి**

**-హర్టీ కల్చర్, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం**

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*

మహానగర వ్యాప్తంగా జీడబ్ల్యూఎంసీ అనుమతి లేకుండా చెట్లు నరికితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. శనివారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో హర్టీకల్చర్, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో కమర్షియల్ గృహాల సర్వే పురోగతి, పన్నుల సేకరణ, పచ్చదనం తదితర అంశాలపై మేయర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహానగరపాలక సంస్థ పరిధిలో అనుమతి లేకుండా చెట్లు రోడ్డుకిరువైపులా, పార్కులలోని, గృహాలలో గల చెట్లు, మొక్కలను నరికిన, తొలగించిన వారిపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల హన్మకొండలో ఒక వ్యక్తి చెట్టు నరకడంపై రూ. 12,500/-ల జరిమానా విధించినట్లు తెలిపారు. 2022 అక్టోబర్ చివరి నాటికి 51% పన్నులు వసూలు చేశారని, ఇంకా 4 నెలలు మిగిలి ఉన్న దృష్ట్యా ఇప్పటి నుంచే ఒక ప్రణాళిక బద్ధంగా 31 మార్చి 2023 నాటికి 100% పన్ను వసూలయ్యేలా అందరూ అంకితభావంతో కృషి చేయాలని అధికారులను కోరారు. కమర్షియల్ వినియోగ గృహాల సర్వేపై సమీక్షిస్తూ పైలెట్ ప్రాజెక్ట్ కింద హన్మకొండలో 4, వరంగల్‌లో 2 స్ట్రేచెస్‌లో కొనసాగుతున్న సర్వే 60%



మాత్రమే పూర్తి చేశారని, సర్వేలో వేగం పెంచి తర్వాత పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం నగరంలో కొనసాగుతున్న ఇంజనీరింగ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో మంజూరైన పనులకు టెండర్ ప్రక్రియ చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమీషనర్ రవీందర్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఉప కమీషనర్లు అనిస్ ఉర్ రషీద్, జోనా శ్రీనివాసరెడ్డి, సీహెచ్ఓ శ్రీనివాస్ రావు, డీఎఫ్ఓ శంకర్ లింగం, డీఈలు రవికుమార్, ఇష్రట్ జహా, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**-ఎంపీపీ కళావతి**

*సంగెం, నవంబర్ 5, ప్రభాతవార్త*

ముదిరాజుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వధ్యేయం అని సంగెం ఎంపీపీ కందకట్ల కళావతి అన్నారు. సంగెం మండల పరిధిలోని కుంటపల్లి గ్రామ మత్స్యకారులు సహకార సంఘం అధ్యక్షులు శాగంటి యాకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన చేపపిల్లల పెంపక కార్యక్రమానికి మండల ఎంపీపీ కందకట్ల కళావతి ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక కుంటపల్లి చెరువులో వివిధ రకాలకు చెందిన 40వేల చేపపిల్లలను జారవిడిచారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక గంగ పుత్రులు, ముదిరాజులకు, కేసీఆర్ ప్రభుత్వం వారికి వెన్నుదన్నుగా ఉంటూ వారి కుటుంబ జీవన ఆర్థిక పురోగతి కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు, అమలు చేస్తూ మత్స్యకారులు ఆర్థికంగా ఎదిగేఆల ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. గ్రామాల్లో ప్రత్యేకంగా మత్స్యకారుల సహకార సొసైటీలు ఏర్పాటు గావించి వారికి ప్రత్యేక హక్కులు కల్పించిందని గత ఉమ్మడి ప్రభుత్వ పాలనలో మత్స్యకారులు డబ్బులు పెట్టి చేపపిల్లలను కొనే ఆర్థిక స్థోమత లేక అనేక ఇబ్బందులు పడే వారని కేసీఆర్ ముఖ్యమంత్రి పదవి చేపట్టాక తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల కోసం కులాలవారిగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని అందులో మత్స్యకారులకు 100% రాయితీతో చేపపిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని ఇందుకోసం రాష్ట్రమత్సకారులకు రూ. 500కోట్ల ఖర్చు పెట్టినేకైక ముఖ్యమంత్రి కేసీఆర్‌యే ఆమె వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల 753చెరువుల్లో 365 రోజులు నీరు నిండు కుండలా కళకళాడుతున్నాయని ఈ ఘనత కేసీఆర్‌దేనని ఆమే కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కావటి వెంకటయ్య, సంగెం మండల రైతుసమితి అధ్యక్షులు కే.నరహరి, ఉపసర్పంచ్ దూడయ్య, ఎంపీడీఓ మల్లేశం, మండల టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కాగితాల జగన్నాథచారీ, బుసాని మొగిలి, సొసైటీ డైరెక్టర్లు ఐలయ్య, రమేష్, దామోదర్, మత్స్యకారులు సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్యే అరూరిని కలిసిన మార్కెట్ డైరెక్టర్లు

*హసన్ పర్తి నవంబర్ 5(ప్రభాతవార్త):*



ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ వ్యవసాయ మార్కెటి పాలక వర్గ పదవీకాలన్ని పొడిగించిన సందర్భంగా మండలానికి చెందిన మార్కెట్ డైరెక్టర్లు శనివారం శాసన సభ్యులు అరూరి రమేష్ ను ఆయన గృబహంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ మార్కెట్ నిర్వహణలో ఇప్పటి వరకు రైతులకు అన్ని విధాలుగా ఎమ్మెల్యే సహయ సహకారాలు అందించాలని, ఇంకనూ అందుతాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో చకిలం రాజేశ్వర్ రావు, పాశం సురెందర్ రెడ్డి, నూనావత్ రాజునాయక్, ఆత్మచైర్మన్ కందుకూరి చంద్రమోహన్, డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్, ఎర్ర అనిల్, బోడ యుగంధర్, పుల్ల నరేష్, చంటి తదితరులు ఉన్నారు.

# లీకేజీ పైపులను మరమ్మత్తు చేయించిన స్థానిక కార్పోరేటర్

*పోచమ్మమైదాన్, నవంబర్ 5, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్ ఆంజనేయ స్వామి ఆలయ లైన్ వైట్ హౌస్ అపార్ట్‌మెంట్ వద్ద తాగునీటి పైపులు విరిగి మంచినీరు లీకేజీ అవ్వడం త్రాగునీరు రోడ్డుమీద వృధాగా పోతున్న సమాచారం తెలుసుకున్న స్థానిక కార్పోరేటర్ బస్వరాజు కుమార స్వామి వెంటనే సంబంధిత సిబ్బంది పిలిపించి పైపుల లీకేజీ మరమ్మత్తు పనులు స్వయంగా దగ్గరుండి చేయించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు కార్పోరేటర్ సమయస్ఫూర్తికి హర్షం వ్యక్తం చేశారు.

# తాబేటి యాదగిరి గౌడ్‌ను పరామర్శించిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు

*పోచమ్మమైదాన్, నవంబర్ 5, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం తాబేటి వెంకట్ గౌడ్ బీజేపి జిల్లా అధికార ప్రతినిధి తండ్రి అయిన తాబేటి యాదగిరి గౌడ్ అనారోగ్యానికి గురికావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బీజేపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు స్వయంగా వారి నివాసానికి వెళ్ళి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు కందిమల్ల మహేష్, ఉద్యమకారులు యోగానంద్, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మళ్లీ ఎండిపోతున్న వేపచెట్లు...!

### - చిగుర్లనుంచి ప్రారంభమై నిలువునా ఎండిపోతున్న చెట్లు

*జనగామ, నవంబరు 5, ప్రభాతవార్త:*
వ్యవసాయంలో చీడపీడల నియంత్రణతోపాటు ఆయుర్వేదంలోనూ





కీలకపాత్ర నిర్వహించే వేపచెట్టుకు మరోసారి పెనుకష్టం వచ్చింది. తెలంగాణలో వేపచెట్లు చిగుర్ల దగ్గరనుంచి కిందివరకు క్రమంగా నిలువునా ఎండిపోతున్నాయి. మొవ్వులు, చిగుర్లు, లేతకొమ్మలు, ఆకులు ఎర్రగా మారి రాలిపోతున్నాయి. పూత, కాయలు కుళ్లిపోతున్నాయి. తీవ్రత ఎక్కువ ఉంటే ఎంత ముదురుచెట్టయినా కొద్దిరోజుల్లోనే చనిపోతుంది. కొన్నిప్రాంతాల్లో దా దాపు పదిశాతం చెట్లు చనిపోయినట్లు చెబుతున్నారు. ఈ మేరకు శనివారం జనగామ జిల్లాలో ఎండిపోయిన వేపచెట్లతో వార్తా ప్రత్యేక కథనం..

**- కారణం తెలియదు..:**

డైబ్యాక్ డిసీజ్ అని కొందరు కాదు టి మస్కిటో బగ్ వల్ల అని మరికొందరు నిపుణులు చెపుతుండడంతో స్పష్టత కరువైంది. మట్టిద్వారా వ్యాపించే తెగుళ్లు, పంటలను నష్టపరిచే పురుగులను నివారింపచేయడంలో వేపపిండి, వేపనూనె కీలకపాత్ర నిర్వహిస్తాయి. ముఖ్యంగా సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించే రైతులు ఈ తెగులుతో వేపచెట్లు ఉన్నట్లుడి చనిపోతుండడం, కాయలు కుళ్లిపోతుండటం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెగులు, పురుగు బారిన పడిన వేపచెట్లు భాగాలను తొలగించి నాశనం చేయడం ద్వారా వ్యాప్తిని అరికట్ట వచ్చని అంటున్నారు. శిలీంధ్ర నాశనులైన పురుగుమందులను చెట్లపై పిచికారీ చేయాలని కొందరు చెబుతుంటె ఏ శాఖ వారు పిచికారీ చేయాలన్నది సమస్య. చెట్టుమొదటి చుట్టు మందుకలిపిన నీటిని పోయడం ద్వారా వేపచెట్లను రక్షించుకోవచ్చని మరికొందరు చెబుతున్నారు.

## దళితుల ఆరాధ్య దైవం బీఆర్.అంబేద్కర్

### - ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు5, ప్రభాతవార్త:*
డివిజన్ కేంద్రంలని బస్టాండ్‌సెంటర్ వద్ద నవోదయ యూత్ అసోసియేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన బీఆర్.అంబేద్కర్‌విగ్రహం పునఃప్రతిష్ట కోసం పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య శనివారం ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ 1978నుంచి 1996వరకు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోఎక్కడ కూడా అంబేద్కర్ విగ్రహాలు పెట్టబడలేదని తెలిపారు. ఆనాడుస్థానిక దళితనాయకులందరు కలిసి ఒక అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కమిటీగా ఏర్పడి ఆనాడు 1996లో స్థానిక బస్టాండ్‌సెంటర్‌వద్ద అంబేద్కర్‌విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా రోడ్డువిస్తరణలో అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి పక్కనపెట్టడం జరిగిందన్నారు. ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇక్కడ అంబేద్కర్ విగ్రహాన్ని పునః ఆవిష్కరణ చేసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్, గోవింద్ ఆనంద్, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, గన్ను నర్సింహులు, మునిగెల రాజు, గుర్రం రాజు, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, జిల్లానాయకులు నెలమంచ అజయ్‌రెడ్డి, యూత్ నాయకులు మారపల్లి ప్రసాద్, గుండె మల్లేశ్, ఆకారపు అశోక్, ఈవో సత్యనారాయణ పాల్గొన్నారు.



## పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మీ గొప్పవరం

### -ఎమ్మెల్యే రాజయ్య

*రఘునాథపల్లి, నవంబరు5, ప్రభాతవార్త:*
ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మీ గొప్పవరమని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. శనివారం మండలకేంద్రంలోని రైతువేదిక భవనంలో ఆయన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ 20మంది లబ్ధిదారులకు రూ.20,02,320ల విలువైన చెక్కులను అందచేశారు. అనంతరం జరిగిన సమావేశానికి తహసీల్దార్ మహమ్మద్ అన్వర్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో కల్యాణలక్ష్మీ పథకం ఇవ్వమని సీఎం కేసీఆర్‌ను ఎవరు అడగలేదని అన్నారు. అయినప్పటికీ గొప్ప మనసున్న మహారాజు మహిళల పక్షపాతి పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకాలు గొప్ప వరాలు అని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల వర లక్ష్మీ, ఎంపీడీవోఎండి.హాషీం, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్, మండల అధ్యక్షులు వారాల రమేష్, మండల రైతు కోఆర్డినేటర్ గొరిగెరవి, ముసిపట్ల విజయ్, నామాల బుచ్చయ్య, దొనికల రమాదేవి, కుర్ర కమలాకర్, మేడెస్వామి, మల్లంపల్లి ఎల్లస్వామి, నర్ర అశోక్, హరీష్, వెంకటేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

**- వడ్లుకొనదు.. కానీ ఎమ్మెల్యేలను కొంటున్న బీజేపీ..:**

దేశంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం రైతులు పండించిన వరిధాన్యం కొనడం చేతకాదు కానీ వందల కోట్లతో ఎమ్మెల్యేలను అడ్డదారిలో కొనుగోలు చేస్తుందని స్థానిక ఎమ్మెల్యేడాక్టర్ టి.రాజయ్య అన్నారు. శనివారం రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి, ఇబ్రహీంపురం, లక్ష్మీతండా, మాదారం, ఖిలాషాపురం గ్రామాలలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 2022-23సంవత్సరానికి గాను వానకాలం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులవద్ద నుంచి నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే సాధారణ రకం రూ.2040 మద్దతు ధరతో అదేవిధంగా ఏగ్రేడ్‌రకం 2060రూపాయల మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని తెలిపారు. కావున రైతులు ఎవరు కూడా మధ్య దళారులకు గానీ మిల్లర్లకు గాని బ్లాక్ మార్కెట్ ద్వారా అమ్ముకోవడం ద్వారా రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మీ, ఎమ్మార్వో మహ్మద్ అన్వర్, ఎంపీడీవో హాషీం, మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్‌యాదవ్, చీమలపాటి రవీందర్, కావటి రాజయ్య, హరీష్, సురేష్,రాజు, జోగుశ్రీకాంత్, మేడస్వామి తదితరులు పాల్గొన్నారు.



## అవినీతికి అడ్డాగా మారిన జనగామ మున్సిపాలిటీ..!

### - సుందరీకరణ పనులు ఇంకాపూర్తికాకపోవడంలో ఆంతర్యమేమిటీ.?

### - సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

*జనగామ టౌన్, నవంబరు5, ప్రభాతవార్త:*
జనగామలో సుందరీకరణ పనులుజరగకపోవడంలో ఆంతర్యమేమిటని, ఉమ్మడి వరంగల్‌జిల్లాలో ఏగ్రేడ్‌లో ఉన్నటువంటి మున్సిపాలిటీ జనగామ అభివృద్ధి కావడం లేదు.. మున్సిపల్ కార్మికుల రిక్రూట్‌మెంట్‌లేకుండా ఎలా రిక్రూట్‌మెంట్ చేసుకున్నారో ప్రజలకు చెప్పాలని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్‌చేశారు. పట్టణంలో శనివారం స్థానిక సీపీఎం జనగామ కార్యాలయంలో బాల్నె వెంకటమల్లయ్య అధ్యక్షతన పట్టణ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి మోకు కనకారెడ్డి హాజరై మాట్లాడుతూ జనగామ సుందరీకరణ పనులు సంవత్సరాలు గడుస్తున్నా నేటి వరకు అవి పూర్తికాకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. స్థానిక మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యే నైతిక బాధ్యత వహించి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సంవత్సరాలు గడుస్తున్నా పూర్తికాకపోవడం వల్ల నాణ్యతలోపాలు ఉండడం వల్ల ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మున్సిపాలిటీలో ఇంటినెంబర్ల ఏర్పాటుకోసం 25లక్షలు ఖర్చుచేయడం పట్లజనగామ జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని అన్నారు. జనగామ పట్టణంలో ఇంటింటికి ఇంటినెంబర్లు ఏర్పాటుకోసం 25లక్షల ఖర్చుకు మున్సిపల్ తీర్మానం చేయడం దారుణం అన్నారు. ఎక్కడ చూసినా పారిశుధ్యం సరిగా లేదని, బ్లీచింగ్ పౌడర్ లేదని, దోమల ఫాగింగ్ లేదుకానీ రోజురోజు పారిశుధ్యంలో రోజువారిగా కూలీలను పెడుతున్నాము అని బిల్లులుపెట్టుకుంటున్నారని, కమిషన్లకోసం ఇటువంటి తప్పుడు బిల్లులు ఆమోదం తెలుపుతున్నారని ఆరోపించారు. జనగామ ప్రజలందరిని సమీ కరించి అవినీతికి చరమగీతం పాడడం కోసం పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలోసీపీఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, బొట్ల శ్రీనివాస్, ఎండి.అజారుద్దీన్, పట్టణకమిటీ సభ్యులు పందిళ్ల కల్యాణ్, పల్లెల లలిత, కళ్యాణం లింగం పాల్గొన్నారు.




## తెలంగాణ సాయుధపోరాట వీరయోధుడు నల్లనర్సింహులు

*జనగామ టౌన్, నవంబరు5, ప్రభాతవార్త:*
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్లానరసింహులు 29వ వర్ధంతి సందర్భంగా సీపీఐ చేనేత కార్మికుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా సూర్యాపేట రోడ్ కలెక్టరేట్ కార్యాలయం ముందు ఉన్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్ల నరసింహులు విగ్రహానికి సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్. రాజారెడ్డి, చేనేత కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంగళపల్లి జనార్దన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాటి నిజాం నవాబు ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమికొరకు భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికోసం పోరాడిన యోధుడు ప్రజల మాన ప్రాణాలను కాపాడిన త్యాగధనుడు అని కొనియాడారు. పోరాట యోధుడిని గుర్తించి చరిత్ర నేటి యువతకు పాఠ్యపుస్తకాలలో చేర్చాలని, ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. అలాగే ఆయన చేసిన పోరాట ప్రాంతంలోజనగామ జిల్లాకేంద్రంలో నల్లానరసింహులు స్మారకభవనం నిర్మానం చేయాలని, ఆయన జయంతి,వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఆదిసాయన్న, సీనియర్‌నాయకుడు వైకుంఠం, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

**- పాలకుర్తిలో..:**

పేద బడుగుబలహీనవర్గాల అభ్యున్నతికోసం నైజాం పాలకులు దేశ్‌ముఖ్‌లపై పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్లనర్సింహులు అని పద్మశాలిసంఘం మండల అధ్యక్షుడు మాచర్లసారయ్య, జనగామ జిల్లా పోపా సహాయ ఆర్యదర్శి చిదురాల ఎల్లయ్య అన్నారు. నల్లానర్సింహులు 29వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం పాలకుర్తి మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పెనుగొండ రమేష్, చిదురాల మార్కండేయ, కాటబత్తిని సోమేశ్వర్, లక్ష్మీపతి, చిరంజీవి, సుదర్శన్, రామ్మూర్తి, దేవసాని కృపాకర్, గౌరయ్య, సోమన్న, సారంగపాణి పాల్గొన్నారు.



# ఆదివాసీ నాయకపోడ్ గ్రామ కమిటీ ఎన్నిక



**మహాముత్తారం, నవంబర్ 5, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి, బొగ్గులపల్లిలో ఆదివాసీ నాయకపోడ్ గ్రామ కమిటీ, మహిళ కమిటీలను శనివారం జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల రాంచంద్రం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈమేరకు ఎన్నికైన కమిటీలకు నియామకపు పత్రాన్ని అందజేశారు. ములుగుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షునిగా తమ్మిడి దేవేందర్, ఉపాధ్యక్షునిగా మండపు లచ్చిమల్లు, ప్రధాన కార్యదర్శిగా కాల్నేని స్వామి, సహాయ కార్యదర్శిగా పిట్టల స్వామి, కోశాధికారిగా చింతల మల్లేష్, కార్యవర్గ సభ్యులుగా కాల్నేని రమేష్, కాల్నేని రాజు, ఎర్నేని లక్ష్మణ్, బద్ది లక్ష్మీ నారాయణ, బద్ది రాజు, గాదె బాలయ్య, బొగ్గులపల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా పోలం రాజశేఖర్, ఉపాధ్యక్షునిగా బెల్లంకొండ బాపు, ప్రధాన కార్యదర్శిగా గుంటి రాజమొగిలి, సహాయ కార్యదర్శిగా పెద్దల శ్రీనివాస్, కోశాధికారిగా పెద్దల రామచందర్, కార్యవర్గ సభ్యులుగా గుంటి శంకర్, దయ్యం లక్ష్మయ్య, జంగ సమ్మయ్య, పోలం దేవేందర్, పెద్దల స్వామి, పెద్దల లక్ష్మయ్య, జంగ రవిలను ఎన్నుకున్నారు. అదేవిధంగా బొగ్గులపల్లి మహిళ గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా పెద్దల గౌరక్క, ఉపాధ్యక్షురాలుగా గుంటి రాజలక్ష్మీ, ప్రధాన కార్యదర్శిగా జంగ శారధ, సంయుక్త కార్యదర్శిగా బీసుల లక్ష్మీ, కోశాధికారిగా గుంటి నిర్మల, కార్యవర్గ సభ్యులుగా జంగ లక్ష్మీ, గుర్రం పోషమ్మ, పోలం పద్మ, బీసుల సుగుణ, పెద్దల లక్ష్మీ, పెద్దల పోసమ్మ, పోలం మహేశ్వరి, బెల్లంకొండ రాజమ్మ, బచ్చల లక్ష్మీ, గుర్రం రవళి తదితరులను ఎన్నుకున్న ప్రకటించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు బెల్లంకొండ పోచయ్య, రాంనేని వెంకట్రాజం తదితరులు పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలి

**-కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు**

**మహాముత్తారం, నవంబర్ 5, ప్రభాతవార్త**



అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు అన్నారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అదేవిధంగా వారికి తగిన పారితోషికం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహాముత్తారం మండలంలోని సింగారం గ్రామ పంచాయతీ పరిధిలోని మద్దిమడుగు గుత్తికోయగూడెంలో కాటారం సిఐ రంజిత్ రావు, మహాముత్తారం ఎస్ఐ జె.రమేష్ ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. గుత్తికోయల యొక్క జీవనశైలి వారి యొక్క సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో భాగంగా సిఐ రంజిత్ రావు అక్కడి గుత్తికోయ పిల్లలతో కొంత సమయం అక్కడ ఆనందంగా గడిపారు. గుత్తికోయ గూడెంలోని ప్రజలు ప్రేమతో సిఐ, ఎస్ఐలకు వారు తాగే అంబలిని ఇవ్వగా వారిద్దరు ఆనందంగా తాగారు. అనంతరం సిఐ, ఎస్ఐ గుత్తికోయ పిల్లల చదువుకు ఉపయోగపడే విధంగా చార్టులను అందజేశారు. వారితో సమయాన్ని కేటాయించినందుకు గుత్తికోయ ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గుత్తికోయ ప్రజలు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీకృష్ణ తులసి కళ్యాణం

**మల్హార్‌రావు, నవంబర్ 5, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన తాడిచర్లలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని కార్తీక క్షిరాబ్ది ద్వాదశి సందర్భంగా శనివారం ధాత్రి నారాయణ స్వరూప శ్రీకృష్ణ తులసి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రహ్లాద్ శర్మ, శేఖర్, శ్యాంసుందర్‌ల వేద మంత్రోచ్ఛరణలతో శ్రీకృష్ణ తులసి కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. తులసి ఉసిరి చెట్లకు వివాహం జరిపించారు. ఈవివాహ మహోత్సవానికి తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్ల, చిన్నతూండ్ల, అడ్వాలపల్లి, కొయ్యూరు తదితర గ్రామాల నుంచి సుమారు 300ల మంది భక్తులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అర్చకులు ప్రహ్లాద్ శర్మ మాట్లాడుతూ..తులసి, శ్రీకృష్ణులను ఆదరిస్తే సర్వ శుభాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా పండి శుబాలు కలుగుతాయని అన్నారు. అనంతరం చెరుకు గడలతో పిండి కొట్టి శ్రీకృష్ణ తులసిలకు నైవేద్యం సమర్పించారు. ఈసందర్భంగా అర్చకులు ప్రహ్లాద్ శర్మ మాట్లాడుతూ..తులసి, శ్రీకృష్ణులను ఆరాదీస్తే సర్వ శుభాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా పండి శుభాలు కలుగుతాయని అన్నారు. అనంతరం చెరుకు గడలతో పిండి కొట్టి శ్రీకృష్ణ తులసిలకు నైవేద్యం సమర్పించారు. ఈసందర్భంగా బ్రాహ్మణులకు దీప, ఫల, వస్త్ర దానాలు చేశారు. వివాహానికి హాజరయిన భక్తులకు రేపాల నాగజ్యోతి, శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ, భజన మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక భక్తి గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ అశోక్ రావు, మల్లారం సర్పంచ్ గోనె పద్మ-శ్రీనివాస రావు, వాసవి క్లబ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.




## ఎస్ఐని కలిసిన ఆదివాసి నాయకపోడ్ నాయకులు

**కాటారం, నవంబర్ 5, ప్రభాతవార్త**



ఆదివాసీ నాయకపోడ్ సంఘం జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల రాంచంద్రం ఆధ్వర్యంలో శనివారం కాటారం ఎస్ఐ సిహెచ్ శ్రీనివాస్‌ను కాటారం పోలీస్ స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. పూలబోకేతో పాటు శాలువాతో ఎస్ఐని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బెల్లంకొండ పోచయ్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మెంబర్ భీముని సారయ్య, సర్పంచ్‌లు గుండపు రవి, చింతల సుధాకర్, నాయకులు చింతల మహేష్, రాంనేని వెంకట్రాజం తదితరులు పాల్గొన్నారు.

## శంకరాంపల్లి టిఆర్ఎస్ మహిళ గ్రామ కమిటీ ఎన్నిక

**-గ్రామ అధ్యక్షురాలుగా ఇప్పలపల్లి లక్ష్మీ**

**కాటారం, నవంబర్ 5, ప్రభాతవార్త**



మండలంలోని శంకరాంపల్లి గ్రామంలో టిఆర్ఎస్ గ్రామ మహిళ కమిటీని టిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు ఎన్నుకున్నట్లు టిఆర్ఎస్ పార్టీ కాటారం మండల మహిళ అధ్యక్షురాలు డా.అలుబాక సుజాత శనివారం తెలిపారు. గ్రామ అధ్యక్షురాలుగా ఇప్పలపల్లి లక్ష్మీ, ఉపాధ్యక్షులుగా బొమ్మ సంధ్య, కోటపర్తి తిరుపతమ్మ, ప్రధాన కార్యదర్శిగా పోత అంజలి, సంయుక్త కార్యదర్శి కందికొండ రమాదేవి, ప్రచార కార్యదర్శిగా ఆత్కూరి రేణుక, కోశాధికారిగా కోటపర్తి సరోజన, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రేగులగూడెం ఎంపిటీసీ బండం రాజమణి, గ్రామ అధ్యక్షులు జాగరి ఓదేలు, ఉపాధ్యక్షులు కోటపర్తి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జాగరి మహేష్, యూత్ అధ్యక్షులు పోత శ్రవణ్, మార్క సంతు, సీనీయర్ నాయకులు, వార్డు సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత్ జోడె యాత్రను విజయవంతం చేయాలి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి**

**కాటారం, నవంబర్ 5, ప్రభాతవార్త**

నేడు, రేపు జరిగే రాహూల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కాటారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి శనివారం పిలుపునిచ్చారు. ఈసమావేశంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, చింతకాని,ధన్వాడ మాజీ ఎంపిటీసీలు కొసరి భాస్కర్, కుమ్మరి అశోక్, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, హోంసింగ్, బాపు, రమేష్, రాజబాబు, బ్రహ్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## అంగన్‌వ్వాడి కేంద్రంలో పుట్టిన రోజు వేడుకలు..

*టేకుమట్ల, నవంబర్ 05, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట అంగన్‌వ్వాడి కేంద్రం 2లో టీచర్ దూడపాక నిర్మల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకలకు స్థానిక సర్పంచ్ చదువు మధుర మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై చిన్నారి షైనీతో కేక్ కట్ చేయించి ఆశీర్వదించారు. అనంతరం చదువు మధుర మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిన్నారుల పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడం చాల అనందదాయకమైన విషయమని, జన్మదిన వేడుకలు నిర్వహించిన అంగన్‌వ్వాడి టీచర్ నిర్మలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సువర్ణ, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గోవింద్ ప్రకాష్, అల్లే జ్యోతి, అంగన్‌వ్వాడి టీచర్ వనమాల, ఆయా వినోద, గొల్లపల్లి సారయ్య, గొల్లపల్లి వినోద తదితరులు పాల్గొన్నారు.

## మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎస్సై చల్లరాజు**

*టేకుమట్ల, నవంబర్ 05, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన నిర్వహించే లోక్ అదాలత్‌ను వివిధ కేసులు నమోదైన వ్యక్తులు సద్వినియోగం చేసుకోవాలని టేకుమట్ల ఎస్సై చల్ల రాజు అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్సై చల్ల రాజు మాట్లాడుతూ గతంలో పరిష్కారం కానీ క్రిమినల్, సివిల్, యాక్సిడెంట్, దొంగతనం కేసులు ఉన్న వ్యక్తులు టేకుమట్ల పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్సై చల్ల రాజు తెలిపారు. పరిష్కారం కానీ పెండింగ్ కేసులు పరిష్కరించుకునేందుకు మెగా లోక్ అదాలత్ ఎంతగానో దోహదం పడుతుందని, కేసులు నమోదైన వక్తులు కోర్టు నిర్ణయించిన నిర్ణీత సమయంలో హాజరై పరిష్కరించుకోవాలని ఎస్సై చల్లరాజు అన్నారు.

## గుండెపోటుతో బీఎస్‌ఎఫ్ జవాన్ మృతి

*భీమదేవరపల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త*

ముల్కనూర్‌లో బీఎస్‌ఎఫ్ జవాన్ గుండెపోటుతో మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పిట్టల రాజు ముల్కనూర్ వాస్తవ్యుడు గత 16 సంవత్సరాలు బీఎస్‌ఎఫ్ జవాన్‌గా దేశానికి సేవలందించి పదవి విరమణ పొంది అనంతరం గోదావరిఖని ప్రైవేట్ బ్యాంకులో సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వర్తిస్తుండగా తెల్లవారు జామున తన నివాసంలో గుండెపోటుతో హఠాత్ మరణం చెందాడు. మృతుడికి భార్యకుమారుడు కూతురు ఉన్నారు. రాజు మరణాన్ని స్థానికులు జీర్ణించుకోలేక ఆవేదన వ్యక్తం చేస్తు జడ్పీ చైర్మన్ సుధీర్ జడ్పీటీసీ వంగ రవి గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య ఎంపీటీసీలు అప్పని పద్మ భిక్షపతి బొల్లంపల్లి రమేష్ వీరభద్ర దేవస్థానం డైరెక్టర్ ఎల్తూరి ప్రభాకర్ మృతుడికి ఘన నివాళులర్పించారు.

# ఏపిజివిబిలో పొదుపు చేయండి ధీమాగా ఉండండి

**-బ్యాంక్ మేనేజర్ మంగేష్**

*టేకుమట్ల, నవంబర్ 05, ప్రభాతవార్త*



ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులో పొదుపు చేయండి ధీమగా ఉండండి అని ఏపిజివిబి బ్రాంచ్ మేనేజర్ మంగేష్ అన్నారు. శనివారం టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామ సర్పంచ్ చింతలపల్లి విజయ స్వామి రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఏపిజివిబి టేకుమట్ల బ్రాంచ్ మేనేజర్ మంగేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ టేకుమట్ల బ్యాంకు పరిధిలోని దత్తత గ్రామాల ప్రజలందరూ ఏపిజివిబి బ్యాంకు కల్పించే బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకుని ధీమాగా ఉండాలని, వ్యవసాయ పంట రుణాలు, వ్యాపార రుణాలు పొందిన ఖాతాదారులు, బ్యాంకు విధించిన నిర్ణీత సమయానికి వాయిదాలు చెల్లించి వడ్డీ రైతుని పొందాలని, బ్యాంకులో డిపాజిట్ చేసిన సొమ్ముకు సరైన భద్రత ఉంటుందని, ప్రజలందరూ వ్యక్తిగత, గోల్డ్ రుణాలు, వ్యాపార రుణాలు తీసుకొని బ్యాంకు విధించిన నిర్ణీత సమయానికి చెల్లించాలని ఏపిజివిబి మేనేజర్ మంగేష్ అన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అఫిసర్ రవి, బ్యాంక్ అటెండర్ ప్రవీణ్, బ్యాంకు మిత్ర బొజ్జపల్లి రాజేందర్, ఎంపిటిసి. స్థానిక ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హైలెవల్ వంతెన నిర్మాణం చేపట్టాలని నేడు వంటావార్పు

*గార్ల, నవంబర్5 ప్రభాతవార్త:*

పాఖాలయేటిపై హైలెవల్ వంతెన నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తు ఆదివారం మండల అఖిలపక్షం ఆధ్వర్యంలో పాఖాలయేటి చెక్‌డ్యాం వద్ద వంటావార్పు నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు మండల అఖిలపక్షం నాయకులు శనివారం ఒకప్రకటనలో పెర్కొన్నారు. వంటావార్పు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించి వారు మాట్లాడుతు మద్దివంచ, రాంపురం గ్రామాలలో యేండ్లతరబడి సురక్షితమైన రహదారి సౌకర్యం లేక, రక్షణలేని చెక్‌డ్యాంపై ప్రయాణం చేస్తు వర్షాకాలంలో పూర్తిరవాణమార్గం బందుకావడం, అత్యవసర సమయాల్లో కష్టనష్టాలు, వ్యయప్రయాసాలతో సుదూర ప్రయాణాలు సాగించడం, చెక్‌డ్యాం మీదుగా ప్రయాణం చేస్తు అకస్మాత్తుగా పెరిగే వరద ప్రవాహ తాకిడికి గురై ప్రాణాలు కోల్పోవడం యేండ్ల తరబడి సమీప ప్రాంతాల ప్రజలు అరిగోసలు పడుతున్నారని నాయకులు అన్నారు. ప్రతియేట వంతెన నిర్మాణం చేపట్టాలని నిరసనలు, దీక్షలు, జిల్లాకేంద్రానికి పాదయాత్రలు చేపట్టడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అదిగో నిర్మాణం ఇదిగో నిధులు అంటు ఉట్టుట్టి సర్వేలు చేపట్టి ప్రజలను మభ్యపెడుతు కాలయాపన చేస్తుండటం విడ్డూరంగా ఉందన్నారు. ఇకపై ఊరుకునేది లేదని ప్రభుత్వం స్పందించి సర్వేలు చేపట్టి నిర్మాణం పనులు ప్రారంభించేంతవరకు ఉద్యమాలు ఆపేది లేదని, బ్రిడ్జి నిర్మాణ కమిటితో కలిసి సమన్వయంతో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాంపురం, మద్దివంచ పంచాయితీల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని వంటావార్పు కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే కాక నిర్మాణ పోరాటాలలో భాగస్వాములు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సహాయకార్యదర్శి రాగం రమేష్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అద్యక్షులు మాగం లోకేష్, కట్టెబోయిన భిక్షమయ్య, బైరోజు శ్రీనివాస్, ఇల్లుటూరి వెంకన్న, పిచ్చయ్య, మంగయ్య, దాదెమియా, మేకపోతుల వెంకన్న, చౌకాల భిక్షం, ప్రవీణ్, శ్రీధర్, వెంకన్న, సర్వర్, తదితరులున్నారు.



## జిల్లాస్థాయి షటిల్ టోర్నమెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*గార్ల, నవంబర్5 ప్రభాతవార్త:*

మండల పరిధి పెద్దకిష్టాపురం గ్రామంలో యువషటిల్ క్లబ్ ఆద్వర్యంలో నిర్వహించనున్న ఐదుజిల్లాల స్థాయి షటిల్ డబుల్స్ టోర్నమెంట్‌ను యువత సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియానాయక్ అన్నారు. శనివారం యువషటిల్ క్లబ్ వ్యవస్థాపకులు గంగావత్ అరుణ్, క్లబ్‌సభ్యులతో కలిసి ఇల్లందు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందించారు. ఈసందర్భంగా ఐదుజిల్లాల స్థాయి షటిల్ డబుల్ టోర్నమెంట్ కరపత్రాలను వారితో కలిసి ఆమే చేతుల మీదుగా విడుదల చేశారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు ఈనెల 11వతేది నుండి13 వరకు మూడు రోజుల పాటు పెద్దకిష్టాపురం గ్రామంలో నిర్వహించనున్న షటిల్ టోర్నమెంటులో యువత పాల్గొని టోర్నమెంటును విజయవంతం చేయాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో క్రీఢాకారుల నైపుణ్యాలను పెంపొందించేందుకు క్రీఢలను నిర్వహించడం, వారిలో క్రీఢానైపుణ్యాలను వెలికితీసి ప్రోత్స హించడం అభినంద నీయమన్నారు. ఈకార్యక్రమంలో యువషటిల్ క్లబ్ వ్యవస్థాపకులు గంగావత్ అరుణ్, సభ్యులు సూత్రపు రాజుయాదవ్, ఉమేష్‌గౌడ్, వెంకటేష్, లచ్చు, రమేష్, చరణ్, తదితరులున్నారు.



## సీపీఐ పార్టీ సభ్యత్వ నమోదు

*జఫర్‌గడ్, నవంబరు5, ప్రభాతవార్త:*



భారతీయ కమ్యునిస్టు పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని సీపీఐ పార్టీ మండల కార్యదర్శి జువారి రమేష్ అన్నారు. శనివారం మండలంలోని తమ్మడపల్లి ఐ గ్రామంలో సీపీఐ సభ్యత్వ నమోదు ద్వారా 50మందిని తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజల పక్షాననిస్తూ ప్రజాసమస్యల కోసం నిత్యం పోరాడేది సీపీఐ పార్టీ ఒక్కటేనని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి రాడపాక సత్తయ్య, గ్రామ కార్యదర్శి మంద బుచ్చయ్యతోపాటు సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్‌నాయకులు

*లింగాలఘణపురం, నవంబరు5, ప్రభాతవార్త:*



లింగాలఘణపురం నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ప్రవీన్‌ను శనివారం కాంగ్రెస్‌నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశామన్నారు. ఈసందర్భంగా ఎస్ఐ ప్రవీన్‌ను శాలువాతో సత్కరించినట్లు తెలిపారు. ఎస్ఐని కలిసిన వారిలో కాంగ్రెస్‌పార్టీ ఓబీసీసెల్ మండల అధ్యక్షులు బర్లకుమార , లింగాలఘణపురం ఎంపీటీసీ కేమిడి బిక్షపతి, తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి, నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య

# ఐదు నెలల నుంచి వేతనాలు లేవు

**- ఆకలితో అలమటిస్తున్న కార్మికులు**

**- ఆసుపత్రి ముందు ఆందోళన చేస్తున్న సిబ్బంది**

*మహబూబాబాద్, నవంబర్ 05, ప్రభాతవార్త:*

గత కొన్ని నెలల క్రితం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికులను ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు పద్దతిలో సుమారు 150 మందిని ఏజెన్సీ సంస్థ ద్వారా విధుల్లోకి తీసుకున్నారు. ప్రతి ఒక్కరికి ప్రతి నెల 12,903/- ఇవ్వాల్సి ఉండగా గత ఐదు నెలల నుండి సకాలంలో వేతనాలు ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పారిశుద్ధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆకుల రాజు మాట్లాడుతూ ఆసుపత్రిలో సెక్యూరిటీ, పేషెంట్ కేర్, స్వీపర్‌గా పది సం॥ల నుండి పనిచేస్తున్న వీరి పట్ల కాంట్రాక్టర్లు, అధికారులు వ్యవహరిస్తున్న తీరు బాధాకరమని పాత సిబ్బందికి నెలల తరబడి వేతనాలు ఇవ్వకుండా ఉండడం అదే విధంగా నూతనంగా నియామకమైన వారికి వేతనాలు చెల్లించకపోవడం చాలా ఇబ్బందికరమని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పిఎఫ్, ఈఎస్ఐ వంటి వాటి పట్ల సరైన సమాచారం లేకపోవడం సరైంది కాదన్నారు. మోసాలకు పాల్పడి సిబ్బందిని ఇబ్బందుల పాలు చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్య తీసుకొని కాంట్రాక్టు రద్దు చేసి కొత్త కాంట్రాక్టర్‌ను నియమించాలని డిమాండు చేశారు. ఈ సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా అనంతరం ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా॥ వెంకట్ గారికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కుంట ఉపేందర్, నాయకులు వెంకటేశ్వర్లు, రమ, దయాకర్, క్రాంతి, వసంత, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

**........... మాట్లాడుతున్న డా॥ వెంకట్**

జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వారం రోజులలోగా పరిష్కరిస్తానని ఆసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ డా॥ వెంకట్ హామీ ఇచ్చారు. తక్షణమే కార్మికులను విధుల్లోకి చేరాలని కోరారు.



# హిందూ మత ప్రచారాన్ని పెంపొందించాలి

**- నిత్య వైష్ణవ (మిత్త అయ్యల్‌వార్) కమ్యూనిటీ వెల్‌ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు యర్నం శ్రీరాములు**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 05, ప్రభాతవార్త:*

తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార శాఖ మహబూబాబాద్ మంగళ కౌశిక ద్వాదశి సందర్భంగా అనంతాంద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధి ప్రాంగణంలో హిందూ మత ప్రచారాన్ని




పెంపొందించాలని నిత్య వైష్ణవ (మిత్త అయ్యల్‌వార్) కమ్యూనిటీ వెల్‌ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు యర్నం శ్రీరాములు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని అనంతాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో హిందూ మత సంస్కృతిని పెంపొందించే విధంగా చూడాలని సుమారు 40 మంది భక్తులతో శ్రీ వెంకటేశ్వర స్వామి పూజా కార్యక్రమమును నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో మిత్త అయ్యల్‌వార్ హిందూ మత సాంప్రదాయాలను పెంపొందించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పుదూరి నారాయణ, కోశాధికారి ఎ. రఘు, ఉపాధ్యక్షులు బుచ్చయ్య (శ్రీనివాస్), కౌటూరి శ్రీనివాస్, కొండ ప్రసాద్, కొండ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మహిళా శిశు సంక్షేమ శాఖ రెండు రోజుల శిక్షణా తరగతులు

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 05, ప్రభాతవార్త:*

ప్రతి రోజు పిల్లలకు ఇవ్వాల్సిన పౌష్టికాహార పదార్థాలపై జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి పి. నర్మద ఆధ్వర్యంలో ఈ నెల 4,5 తేదీలలో జిల్లా కేంద్రంలో గిరిజన భవనంలో ఎన్‌హెచ్‌పిఎస్‌పై అంగన్వాడీ సిబ్బందికి ఇచ్చిన రెండు రోజుల శిక్షణ తరగతులు శనివారంతో ముగిసాయి. అనంతరం శిక్షణాధికారులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో ఖచ్చితమైన సమాచారం ఉండాలని, పిల్లలలో ఉన్న లోపాలను గుర్తించి వారికి పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. పౌష్టికాహారాన్ని ఇంటింటికి వెళ్లి ఇవ్వాలని, పిల్లల ఎదుగుదలకు కావల్సిన సరుకులను సంబంధించిన వివరాలను రోజువారి యాప్‌లో నమోదు చేయాలని, అంగన్వాడీ భవనాల పరిస్థితులు, సౌకర్యాలపై వివరాలు నమోదుచేసుకోవాలని సూచించారు.



# కూరగాయల సాగుతో రైతులకు ఎంతో మేలు

*మరిపెడ, నవంబర్ 05, ప్రభాతవార్త:*

చిన్న సన్నకారు రైతులకు కూరగాయల సాగుతో ఎంతో మేలు జరుగుతుందని కృషి విజ్ఞాన కేంద్రం, ఉద్యాన శాస్త్రవేత్త డా॥ రాంబాబు




అన్నారు. శనివారం మండలంలోని ఎల్లంపేట గ్రామాలలో సర్పంచ్ టి. శ్రీనివాస్ అధ్యక్షతన డోర్నకల్ ఉద్యానవన శాఖాధికారిణి అనిత శ్రీ ఆధ్వర్యంలో రైతులకు కూరగాయల సాగులో పాటించవలసిన మేలైన యాజమాన్య పద్దతులపై శిక్షణా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు భూసారాన్ని బట్టి పంటలను సాగు చేయాలన్నారు. పంట మార్పిడితో రైతులకు అధిక లాభాలు వస్తాయన్నారు. కూరగాయల పంటలతో రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మైనార్టీ రెసిడెన్సిషియల్ స్కూల్లో ప్రవేశాల కొరకు వ్రాతపరీక్షకు ఆహ్వానం

*మహబూబాబాద్, నవంబర్ 05, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా మైనార్టీ రెసిడెన్సిషియల్ స్కూల్లో (బాలురు, బాలికలు)2022-23 విద్యా సంవత్సరానికి గాను సీట్లను భర్తీ కొరకు ప్రవేశాలకు వ్రాతపరీక్ష కొరకు ధరఖాస్తుల ఆహ్వానించనైనదని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖాధికారి బి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు 09-11-2022 రోజు ఉదయం 11 గం॥ల నుండి 12 గం॥ల వరకు ధరఖాస్తు చేసుకున్న పాఠశాలలో వ్రాతపరీక్ష నిర్వహించబడును. కావున ధరఖాస్తులు చేసుకున్న విద్యార్థులందరూ సకాలంలో హాజరు కావాలన్నారు. సమాచారం కొరకు తొర్రూరు ప్రిన్సిపల్ సెల్ నెం. 79950 57928, కురవి ప్రిన్సిపల్ 95509 50343, మహబూబాబాద్ ప్రిన్సిపల్ 73311 70852ని సంప్రదించగలరు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# పారిశుద్ధ్య పనులను నిరంతరం సక్రమంగా నిర్వహించాలి -డిఎల్‌పిఓ గంగాభవాని

*గార్ల, నవంబర్5 ప్రభాతవార్త:*

గ్రామపంచాయితీ పరిధిలో నిరంతరం పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని డిఎల్‌పిఓ ఆర్. గంగాభవాని అన్నారు. శనివారం మేజర్ గ్రామపంచాయితీ కార్యాలయాన్ని ఆమే అకస్మికంగా సందర్శించి పంచాయితీ రికార్డులను తనిఖీచేసి పలు సూచనలు చేశారు. అనంతరం ఎంపిఓ, కార్యదర్శి కుమారస్వామితో కలిసి పంచాయితీ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు సైడ్‌డ్రైనేజిలను ఎప్పటి కప్పుడు పూటికతీతపనులు చేపట్టాలని, మురుగునీరు నిలువ లేకుండా, రోడ్లపై మురుగు నీరు లేకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. వ్యాధుల భారిన పడకుండా దోమలు స్థిరనివాసం ఏర్పరుచుకోకుండా పరిసరాలలో నిలువ నీరులేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఓవర్‌హెడ్ వాటర్‌ట్యాంకులను తప్పనిసరిగా క్లోరినేషన్ చేసి నీటిని సరఫరా చేయాలని, పారిశుద్ధ్య పనులు, నీటిక్లోరినేషన్ విషయంలో అశ్రద్ద వహిస్తే సహించేదిలేదని శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంటి పరిసరాలలో నిరునిలువ కాకుండా, చెత్తాచెదారం చేరకుండా జాగ్రత్తలు వహించాలని, ఇంటిపన్నులను సకాంలో చెల్లించి గ్రామపంచాయితీ అభివృద్ధికి తోడ్పడాలని ఆమే ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శి కుమారస్వామి, సిబ్బంది, తదితరులున్నారు.



# చోరికి గురైన ప్రకృతివనం సామాగ్రి

*గార్ల, నవంబర్5 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కొత్తపోచారం పంచాయితీ పాతపోచారం గ్రామంలోని ప్రకృతివనంలోని పలు సామాగ్రీలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని పోచారం పంచాయితీ కార్యదర్శి బాణోత్ రమేష్ పోలీస్‌స్టేషన్ అందించిన ఫిర్యాదులో పెరొ ్కన్నారని ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపారు. కొత్తపోచారం పంచాయితీ పాతపోచారం గ్రామం సమీపంలో పంచాయితీ ఆద్వర్యంలో నిరి ్మంచిన ప్రకృతివనంలో ఇనుపగేటు, వాకింగ్‌ట్రాక్, ఫెన్సింగ్‌జాలీ, విద్యుత్ తీగలు, పైపులు దొంగతనానికి గురైనట్లు కార్యదర్శి శనివారం పోలీస్‌స్టేషన్‌లో అందించిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# సృజనాత్మకత, నైపుణ్యత గల విద్యను అందించాలి

**- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి సత్యనారాయణ**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 05, ప్రభాతవార్త:*

ప్రతి విద్యా సంస్థలలో విద్యార్థులకు సృజనాత్మకత నైపుణ్యత గల విద్యను అందించినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరగలమని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి సత్యనారాయణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని నలంద జూనియర్ కళాశాలలో ప్రెషర్స్‌డే కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ గట్ల శ్రీపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ, జిల్లా




ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో విద్యార్థినీ విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహిస్తే విజయం సాధించవచ్చని, విద్యార్థులు ప్రణాళికాబద్దంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నూకల శ్రీరంగా రెడ్డి, అధ్యాపకులు ప్రసాద్, రమేష్, రవి, రాజు, నరేష్, భిక్షపతి, కృష్ణ, ఉప్పలయ్య, రవిశంంకర్, తదితరులు పాల్గొనారు.

## జర్నలిస్ట్ బాలాజీకి ఆత్మీయ సత్కారం

పెద్దవంగర,నవంబర్ 05,ప్రభాతవార్త

ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ మహబుబాబాద్ జిల్లా ఉపాధ్యాక్షులుగా పానుగోతు బాలాజీ ఇటివల ఎన్నిక అయ్యారు.ఈ సందర్భంగా తెరాస మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాలాజీకి శాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలేకర్లు అంటే కలం పట్టిన సైనికులు,అటువంటి వృత్తిని ఎంచుకొని ప్రజా సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్న విలేకర్లు అందరూ అభినందానీయులే, మహబుబాబాద్ జిల్లా గిరిజన జర్నలిస్టు నాయకుడిగా ఎన్నిక అయిన పెద్దవంగర మండల సీనియర్ జర్నలిస్ట్ పానుగోతు బాలాజీకి సత్కరించడం మన అందరం గర్వంచదగ్గ విషయం అంటూ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్,సర్పంచ్ రాజేందర్ నాయక్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్,కొరిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు అరుట్ల వెంకన్న,ఉప సర్పంచ్ రాము,విద్యా కమిటీ చైర్మన్ సుంకరి అంజయ్య,జర్నలిస్టులు భద్రయ్యాచారి,వెణు,మధు, బాస్కర్, యాకన్న, నవీన్,అనిల్,మనోజ్ తదితరులు పాల్గోన్నారు.



## ఘనంగా దాశరథి కృష్ణమాచార్యుల వర్ధంతి వేడుకలు

చిన్నగూడూరు, నవంబర్ 05, ప్రభాతవార్త

మండల కేంద్రంలో దాశరథి సెంటర్లో మండల ఎంపిపి వల్లూరు పద్మా వెంకట్‌రెడ్డి శనివారం దాశరథి కృష్ణమాచార్యుల వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాశరథి కృష్ణమాచార్యులు మన మండలంలో జన్మించటం మన అదృష్టం, ఆయన తెలంగాణ ఉద్యమంలో ఆయన రచనల ద్వారా ఉద్యమకారులకు ఊపిరిపోశారన్నారు. భౌతికంగా ఆయన మన మధ్యన లేకున్నా వారి రచనలు మన మనస్సులో నిగుణీకృతం అయి ఉంటారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంసింగ్, సర్పంచ్ కొమ్ము మల్లయ్య, నాయకులు మన చెన్నయ్య, వల్లూరి చెన్నారెడ్డి, పిల్లి శ్రీరాములు, గోపగాని మల్లేష్, ఎంపీవో యాకయ్య, ఏపీవో పాపయ్య, పంచాయితీ కార్యదర్శి అజీమ్, తదితరులు పాల్గొన్నారు.



## సిమెంటు బస్తాలకు అడ్డాగా అంగన్వాడీ కేంద్రం

### కాంట్రాక్టరుకు కొమ్ము కాస్తున్న అధికారులు

దంతాలపల్లి, నవంబర్ 05, ప్రభాతవార్త

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామంతో పాటు తండా, మండల కేంద్రాలలో పిల్లల ఆరోగ్య భవిష్యత్తు కోసం లక్షల్లో వెచ్చించి అంగన్వాడీ కేంద్రాలను నిర్మించారు. అయితే కొంతమంది అధికారులు కాసులకు కక్కుర్తి పడ్డారేమో కాని మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలో గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన అంగన్వాడీ కేంద్రంలో సిబ్బంది రోజువారిగా పిల్లలను, బాలింతలు, గర్భిణీ మహిళలను తీసుకొచ్చి వారికి పౌష్టికాహారాన్ని అందించేవారు. అయితే ఈ క్రమంలోనే కొంతమంది అధికారులు కాంట్రాక్టరుతో కుమ్మక్కై సజావుగా సాగుతున్న అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలను గ్రామంలోనే ప్రభుత్వ పాఠశాలలకు పంపించి




అంగన్వాడీ కేంద్రంలో డబుల్ బెడ్‌రూంకు ఉపయోగించే సిమెంటు బస్తాలను వేసి దానిని నిరుపయోగంగా ఉంచుతున్నారని ప్రజలు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు చొరవ చూపి అంగన్వాడీ కేంద్రంలో ఉన్న సిమెంటు బస్తాలను తొలగించి యథావిధిగా కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతుసంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

లింగాలఘణపురం,నవంబరు5, ప్రభాతవార్త:

రైతుసంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలంలోని నెల్లుట్ల, పటేల్‌గూడెం, నవాబుపేట, సిరిపురం గ్రామాలలో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన వరిధాన్యం నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్ముకోవాలని సూచించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వరికొనుగోలు విషయంలో ఆంక్షలు పెట్టినా రైతు వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, నవాబుపేట సర్పంచ్ బూడిద జయరాజేశ్వర్‌గౌడ్, ఎంపీటీసీ సిద్ధిగౌడ్, నియోజకవర్గ వర్క్‌చైర్మన్ బొల్లంపల్లినాగేందర్, కోదండరామస్వామి వర్క్‌చైర్మన్ తీగల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ బూడిదరాజు, వార్డుసభ్యులు చింతల వెంకన్న, పీఏసీఎస్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, మండలపార్టీ ఉపాధ్యక్షులు జగ్గంమానంద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆంజనేయులు, దండిగ మహేష్, మండల యూత్ ప్రెసిడెంట్ శ్రీహరి, కొత్తకొండ గంగాధర్ పాల్గొన్నారు.



## హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

పాలకుర్తి, నవంబరు5, ప్రభాతవార్త:

హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల సోమన్న అన్నారు. ఆల్ హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై శనివారం మండల కేంద్రంలో తహసీల్దార్ పాల్‌సింగ్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలోను రవాణా రంగంలో కీలకపాత్ర పోషిస్తున్న హమాలీ కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. అర్హులైన హమాలీలందరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఆనందం, దేవేందర్, మల్లేశ్‌రాజ్, ఇస్తారి, సోమయ్య, రమేష్, పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## పుట్టినరోజును పురస్కరించుకుని ఆర్ధిక సహాయం

నెల్లికుదురు,నవంబర్ 5,ప్రభాతవార్త

మండలంలోని పార్వతమ్మగూడెం గ్రామానికి చెందిన కాంగ్రేస్‌పార్టీ జిల్లా



ఉపాధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి పుట్టినరోజు వేడుకను కాంగ్రేస్‌పార్టీ కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు.కాగ పుట్టిన రోజును పురస్కరించుకుని మండలంలోని నైనాల గ్రామానికి చెంది కేతరాజు వీరన్న కుటుంబానికి యాదవరెడ్డి చేతుల మీదుగా రూ.10వేలను ఆర్థికసహాయంగా అందచేశారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్ గుగులోతు బాలాజీ,ఎస్టీసెల్ మండల అధ్యక్షులు గుగులోతు బాస్కర్,గ్రామపార్టీ అధ్యక్షులు లక్కి(యాకుబ్),సురేష్,ఎల్ఎచ్‌పిఎస్ మండల కన్వీనర్ దేవేందర్,గంగిడి ఎల్లారెడ్డి,యాకసాయిలు,గోవర్దన్ తదితరులు పాల్గొన్నారు.

## సోమన్న ఆలయానికి లక్షరూపాయల విలువైన సౌండ్‌సిస్టం బహుకరణ

పాలకుర్తి, నవంబరు5, ప్రభాతవార్త:

మండలకేంద్రంలని స్వయంభు శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి



దేవస్థానానికి వరంగల్‌జిల్లా పర్వతగిరి మండలం అనంతారం గ్రామానికిచెందిన గుండా మనోహర్ జ్ఞాపకార్ధం ఆయన భార్య గుండా వెనమ్మ కుమారుడు-కోడలు గుండా రమేష్-విజయలక్ష్మి(వరంగల్ అర్బన్ కోఆపరేటీవ్ బ్యాంక్ మేనేజర్) దంపతులు, వారి కుమారులు అభిషేక్, అఖిలేష్‌లు గుట్ట చుట్టూ ఉన్నటువంటి పరిసరాల్లో హరిహరాదుల నామస్మరణ కొరకు సుమారు లక్షరూపాయల విలువైన సౌండ్‌సిస్టంను శనివారం ఆలయ ఈవో రజనికుమారికి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## పాలకుర్తి సీఐని కలిసిన కేయూ జేపీసీ వైస్‌చైర్మన్ సుధాకర్

పాలకుర్తి, నవంబరు5, ప్రభాతవార్త:

పాలకుర్తి నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన డి.విశ్వేశ్వర్‌ను కేయూ జేఏసీ వైస్‌చైర్మన్ తెలంగాణ రాష్ట్ర సమితి యువజన నాయకులు మేడారపు సుధాకర్ శనివారం కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్క రించారు. ఆయన వెంట తెరాస నాయకులు పాము శ్రీనివాస్, జోగు కుమార్, జోగు కృష్ణ, వంగాల అశోక్, కోడం సాయిరాం, వి. భాస్కర్‌లు ఉన్నారు.



# గురుకులం సిబ్బందికి ఎమ్మెల్యే క్లాస్

## కంటనీరు పెట్టిన బోధనా సిబ్బంది

## బాలిక పరారీ సంఘటనపై సీరియస్

*గూడూరు, నవంబర్ 5, ప్రభాతవార్త*

మండల కేంద్రానికి సమీపంలో ఉన్న జో ్యతిబాపూలే బిసి బాలికల గురుకులం నుండి ఓ బాలిక గురుకులం సిబ్బంది కళ్లు కప్పి అర్ధరా త్రి వేళ బయటకు తప్పించుకుపోయిన సంఘటనపై మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సీరియస్‌గా స్పందించారు. ఈమేరకు శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి ఆ గురుకులాన్ని సందర్శించిన ఎమ్మెల్యే గురుకులం ప్రిన్సిపాల్, సిబ్బందికి తనదైన శైలిలో క్లాసిచ్చారు. ఈనెల 3న అర్ధ్రా త్రి సమయంలో గురుకులం నుండి ఓ పదవ తరగతి బాలిక దొంగచాటుగా బయటకు వెళ్లి మహబూబాబాద్ రోడ్డులోని సబ్‌స్టేషన్ ప్రాంతంలో ఓ యువకుడితో స్థానికుల కంట పడగా వారు బాలికను మందలించి తిరిగి గురుకులం వద్ద తోలి వెళ్లిన సంఘటన శుక్రవారం సాయంత్రం వెలుగు చూసిన విశయం తెలిసిందే. దీనిపై గురుకుల ప్రాంగణంలో ఆరోజు మధ్యరాత్రి వరకు చోటు చేసుకున్న హైడ్రామా నేపథ్యంలో జరిగిన సంఘటన గురించి గురుకులం ఉన్నతాధికారులు, పోలీసు అధికారుల ధృష్టికి వెళ్లింది. దీనిపై ఆ రాత్రి నుండే విచారణ కొనసాగగా శనివారం ఉదయం ఉమ్మడి వరంగల్‌జిల్లా ఆర్‌సిఓ రాంరెడ్డి కూడా గురుకులాన్ని సందర్శించి విచారణ చేపట్టే ప్రయత్నం చేసారు. ఈలోగా శనివారం గూడూరు మండల పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే ఈ విశయం తెలుసుకొని ఆరోజు మధ్యాహ్నం గురుకులాన్ని సందర్శించారు. జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. హాజరు రిజిష్టర్లు పరిశీలించి బోధనా సిబ ్బందిలో కొంతమంది షటిల్ సర్వీస్ చేస్తున్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే సిబ ్బంది ఇకనుండి తమ పద్ధతి మార్చుకోకుంటే దుబాయ్ పంపిస్తామంటూ చురకలు వేసారు. గురుకులంలో ఉన్న బాలికలను తమ పిల్లల్లాగా భావించి మంచిగా చూసుకోవాలని, వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేస్తూ మంచి బుద్దులు నేరి ్పంచాలన్నారు. గురుకులం బాలికలకు సంబంధించి రెండు సెల్‌ఫోన్లు కూడా లభ్యమైనట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే ఆశ్చర్యం వ్యక్తం చేసారు. విద్యార్థినుల పట్ల సిబ్బంది ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యానికి ఇదొక నిదర్శనమన్నారు. చిన్నతనంలోనే పిల్లలను సక్రమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని, సిబ్బందికి ఆ అంకితభావమే లేకుండా పోయిందని అసహనం వ్యక్తం చేసారు. బాలిక బయటకు వెళ్లిన సంఘటనను సీరియస్‌గా తీసుకొని భాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అక్కడి నుండే గురుకులం సెక్రటరీతో చరవాణిలో మాట్లాడారు. గురుకులం నిర్వహణలో నెలకొని ఉన్న నిర్లక్షా ్యన్ని తొలిగించే విధంగా స్పందించాలన్నారు. బాలికల వద్ద సెల్‌ఫోన్లు ఉండే విధంగా ప్రోత్స హిస్తున్నవారిని గుర్తించాలని కోరారు. ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే కొంతమంది బాలికలను కూడా వారి విద్యాప్రమాణస్థాయిపై ప్రశ్నించారు. సిబ్బందిపై కూడా కొన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నల వర్షం కురిపించారు. తమ పిల్లలను కలిసేందుకు వచ్చే పేరెంట్స్‌ను కూడా లోనికి అనుమతించడంలో నిర ్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును మార్చుకోవాలని ఎమ్మెల్యే ప్రిన్సిపాల్‌కు సూచించారు.



**కన్నీరు పెట్టిన ప్రిన్సిపాల్, సిబ్బంది**

జో ్యతిబా గురుకులం సందర్శన సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతున్న సమయంలో గురుకులం ప్రిన్సిపాల్ స్వేతతో పాటు పలువురు బోధనా సిబ్బంది కనీ ్నరు పెట్టుకున్నారు. గురుకులం నుండి ఓ బాలిక అర్ధరా త్రి వేళ బయటకు వెళ్లిన తీరుపై సిబ్బంది నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న పరిస్థితిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు పండుగల సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేసినట్లు జరిగిన ప్రచారంపై ఈ విచారణలో ప్రస్తావన వచ్చిన సందర్భంగా ప్రిన్సిపాల్ ఉద్వేగానికి గురై ఎమ్మెల్యేతో ఏడుస్తూ మాట్లాడారు. తాను ప్రిన్సిపాల్‌గా కొత్తగా భాధ్యతలు చేపట్టానని, అప్పటికే గురుకులంలో ఉన్న లోసుగులను సరి చేసేందుకు కృషి చేస్తున్న క్రమంలో కొంత కటువుగా ఉంటున్న తీరు కొంతమందికి నచ్చడం లేదని వాపోయారు. డబ్బులు వసూలు చేసినట్లు వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ప్రిన్సిపాల్ కంటతడి పెట్టడంతో బోధనా సిబ్బంది కూడా కన్నీరు పెట్టారు. తమ బాధలు కూడా వినాలని ఎమ్మెల్యేను వేడుకున్నారు. ఒక్కోరోజు తాము ఇళ్లకు వెళ్లే సరికి రా త్రి 11 గంటలవుతున్నదన్నారు. తమ శక్తి వంచన లేకుండా గురుకులం నిర్వహణకు కృషి చేస్తున్నామన్నారు. కాగా జరిగిన పొరపాటును ఒప్పుకోక తప్పదని, ఉద్వేగానికి గురి కావద్దని ఆర్సీకో రాంరెడ్డి సిబ్బందిని సముదాయించారు. ఎమ్మెల్యే వెంట గురుకులాన్ని సందర్శించిన వారిలో ఎంపిపి బానోతు సుజాత, జెడ్పీ కోఆప్షన్ సభ ్యడు ఎండి కాసిం, సిఐ యాసిన్, ఎస్ఐ సతీష్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటకృష్ణారెడ్డితో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**నివేదికను కార్యదర్శికి అందజేస్తాం: ఆర్సీఓ**

గురుకులంలో జరిగిన సంఘటనపై చేపట్టిన విచారణ నివేదికను జెబిపి గురుకులాల కార్యదర్శికి అందజేస్తామని, ఆయన ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆర్సీఓ రాంరెడ్డి తెలిపారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ఆదేశించినట్లు తెలిపారు. అదేవిధంగా విద్యార్థినుల మానసిక వికాసం కొరకు గురుకులంలో ప్రత్యేక తరగతుల నిర్వహణకు ప్రిన్సిపాల్‌ను ఆదేశించడం జరిగిందన్నారు. బాలికల వద్ద సెల్‌ఫోన్లు దొరికిన సంఘటన నేపథ్యంలో హౌజ్‌మాస్టర్స్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. బాలికల ఆరోగ్య విశయాలకు సంబంధించి కూడా గురుకుల ప్రాంగణంలో వైద్య శిబిరాల నిర్వహణకు సూచించినట్లు ఆయన తెలిపారు. గురుకులం నుండి దొంగచాటుగా బయటకు వెళ్లిన బాలిక డ్రాపౌట్‌గా మారకుండా అసరమైన విధంగా చర్యలు చేపడతామన్నారు.




## పోడుభూముల సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే

*గూడూరు, నవంబర్ 5, ప్రభాతవార్త*

మండలంలోని దామరవంచ గ్రామంలో కొనసాగుతున్న పోడు భూముల సర్వే కార్యక్రమాన్ని మహబూబాబాద్ ఎమె ్మల్యే శంకర్‌నాయక్ శనివారం పరిశీలించారు. మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే సర్వే బృందంతో మాట్లాడి పలు సూచనలు చేసారు. అనంతరం హక్కు పత్రాల కోసం ధరఖాస్తులు చేసుకున్న పోడు రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులైన పోడు రైతులందరికీ ప్రభుత్వం హక్కు పత్రాలు జారీ చేస్తుందని, గ్రామంలో సర్వే వేగవంతంగా జరిగే విధంగా రైతులు అధికారులకు సహకరించాలని కోరారు. హక్కు పత్రాల మంజూరు విశయంలో ఎవరుకుడా అనుమానం వ్యక్తం చేయాల్సిన అవసరం లేదని, ఎవరికి కూడా అన్యాయం జరగకుండా చూస్తామని తెలిపారు. పోడు భూముల సమస్యలకు సంబంధించి గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసి సభ్యుడు నాయిని ధర్మారెడ్డి ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి సుజాత, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, వెంకటకృష్ణారెడ్డి, లక్ష్మణ్‌రావు తదితరులున్నారు.

**మృతుల కుటుంబాలకు పరామర్శ:**

మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ శనివారం గూడూరు మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. పలు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను ఈ సందర్భంగా ఆయన పరామర్శించారు. గూడూరులో మాజీ వైస్‌ఎంపిపి కంకటి నర్సయ్యతో పాటు ఆయన కుటుంబ సభ్యులను, ఏపూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన విద్యుత్ ఎడిఇ అర్జున్‌పమార్ కుటుంబ సభ్యులను, చంద్రుగూడెంలో, గూడూరు ఎస్సీ కాలనీలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను, కోబల్‌తండాలో ఇటీవల మృతి చెందిన లక్ష్మ కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే పరామర్శించి ప్రతి కుటుంబానికి బియ్యంతో పాటు రూ.5వేల చొప్పున ఆర్థికసాయమందించారు. అదేవిధంగా దస్రుతండాలో గుగులోతు జాంకీ శనివారం మృతి చెందగా ఆయన మృతదేహాన్ని సందరి ్శంచిన ఎమ్మెల్యే పూలదండ వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం, రూ.5వేల నగదు అందజేసారు. ఎమ్మెల్యే వెంట టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భరత్‌కుమార్‌రెడ్డి, ఎంపిపి సుజాత, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు కాసిం, వైస్‌ఎంపిపి వీరన్న, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటకృష్ణారెడ్డితో పాటు నాయకులు లక్ష్మణ్‌రావు, సంపత్‌రావు, సురేందర్, ధర్మారెడ్డి, కటార్‌సింగ్, కిషన్, సమ్మక్క, రహీం, సురేష్, రామన్ననాయక్, వెంకన్న, వేణుమాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు గుడికి కార్తీకశోభ

## నిత్యపూజలతో కళకళ

## 7న దీపోత్సవానికి ఏర్పాట్లు

*గూడూరు, నవంబర్ 5, ప్రభాతవార్త*

కాకతీయుల కాలంనాటి అరుదైన ఆలయంగా చెప్పుకునే గూడూరులోని శివాలయం కార్తీకశోభను సంతరించుకుంది. పవిత్ర కార్తీకమాసారంభం నుండి నిత్య పూజలతో కళకళలాడుతోంది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ఆలయంలో కార్తీకమాసోత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. హరిహరులకు ప్రీతిపాత్రమైన ఈ మాసంలో భగవంతుని సేవలో తరించేందుకు భక్తులు తపిస్తారు. అందుకు అనుకూలంగా ఆలయాన్ని సిద్ధం చేసి భక్తుల శివనామస్మరణల మధ్య ప్రతి నిత్యం వేకువజాము నుండే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఏకశిలపై విగ్రహాల రూపంలో కొలువుతీరి ఉన్న పార్వతీ పరమేశ్వరుల దర్శన భాగ్యమే ఇక్కడి ఆలయ ప్రత్యేకతగా ఉంటుంది. ఆలయానికి వస్తున్న భక్తులు ఆదిదేవతలను దర్శించుకోవడంతో పాటు మరో గర్భగుడిలో ఉన్న శివలింగానికి రోజుకోక రీతిన అలంకరణలతో, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ఇతర దేవతామూర్తుల విగ్రహాలను కూడా దర్శించుకొని పూజలు చేస్తున్నారు. ప్రతినిత్యం సాయంత్రం వేళ ఆలయ ధ్వజస్థంభంపై ఆకాశ దీపాన్ని ఎగురవేస్తూ కార్తీక మాసోత్సవ ప్రాధాన్యతను ప్రదర్శిస్తున్నారు. కార్తీకమాసంలో పౌర్ణమి రోజు నిర్వహించే కార్యక్రమాలు ప్రత్యేకతను సంతరించుకుంటాయి. వేల సంఖ్యలో తరలివచ్చే భక్తులు ఈ వేడుకల్లో పాల్గొంటారు. ఆలయ ప్రాంగణంలో లక్ష దీపోత్సవ వేడుకను గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తుండగా ఈ వేడుక ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని చెప్పవచ్చు. దీపోత్సవం అనంతరం నిర్వహించే శివకల్యాణోత్సవం, ఆ తర్వాత జ్వాలా తోరణం వేడుకలు భక్తులను ఎంతగానో అలరిస్తాయి. ఈసారి కార్తీకమాసం ఆరంభం నుండి ఇప్పటి వరకు జరుగుతున్న వేడుకల్లో పాల్గొంటున్న భక్తులు శివయ్య సేవలో తరిస్తున్నారు.

**7న దీపోత్సవం, కళ్యాణం**

కార్తీకపౌర్ణమి పర్వదినం ఈనెల 8న ఉండగా ఆరోజు చంద్రగ్రహణం కారణంగా ఈ వేడుకను ఒకరోజు ముందు ఈనెల 7న నిర్వహించేందుకు ఆలయ కమిటి ఏర్పాట్లు చేస్తున్నది. చంద్రగ్రహణం రోజు ఆలయం మూసి వేసి ఉంచనున్న క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 7న సాయంత్రం లక్ష దీపోత్సవం, ఆ తర్వాత శివపార్వతుల కళ్యాణం, జ్వాలాతోరణ వేడుకలను యదావిధిగా కొనసాగించనున్నట్లు ఆలయ కమిటి ప్రకటించింది. దీపోత్సవంలో పాల్గొనే భక్తులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఒక్కొక్కరు 108 దీపాలు వెలిగించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. మండల వ్యాప్తంగా ఈ వేడుకకు భక్తులు పెద్దెత్తున తరలి రవాలని కోరారు.







## ధాన్యం కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలో ప్రాథమిక రైతుసేవా సహకారసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, నీర్మాల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యతో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజల సౌకర్యార్థం అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని అందులో భాగంగానే 40వేల కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీళ్లు ఇచ్చిన మహానుభావుడు కేసీఆర్ అని రైతులకు 24గంటల ఉచిత కరెంటు, రైతువేదిక, రైతుబంధు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మండలంలోని సింగరాజుపల్లి నుంచి జీడికల్ వరకు డబుల్‌రోడ్డు మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, రెవెన్యూ డివిజన్ అధికారి మధుమోహన్, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, డీసీవో కిరణ్‌కుమార్, డీసీఎస్‌వో రోజారాణి,జడ్పీటీసీ పల్లాభార్గవి సుందర్ రాంరెడ్డి, ఎంపీపీ బస్వ సావిత్రి, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, డీఎం సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## 18సం.రాలు నిండినవారు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జనగామ జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధ్యక్షత నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జనవరి 1, 2023నాటికి 18సంవత్సరాలు నిండిన వారందరు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈనెల 9వ తేదీన అన్ని రాజకీయ పార్టీలకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, డీవీడీ, పెన్‌డ్రాఫ్ట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఓటరు గుర్తింపు కార్డుతో ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. అంతకుముందు సాధారణ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, రెవెన్యూ డివిజనల్ అధికారులు మధుమోహన్, క్రిష్ణవేణి,తహసీల్దార్లు రవీందర్, శ్రీనివాస్‌లతో కలిసి ఎన్నికల గోదాంను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, ఎన్నికల పర్యవేక్షకులుపి.శ్రీనివాస్, డీటీ శంకర్, వివిధ రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు.



## పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

### మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్



**తొర్రూరు, నవంబర్ 05, ప్రభాతవార్త**
రైతు పండించిన ప్రతి గింజకు కనీస మద్దతు ధర కల్పిస్తూ ధాన్యం కొనుగోలు చేస్తామని, మన ప్రభుత్వం రైతు ప్రభుత్వమని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్‌లు అన్నారు. శనివారం మండలంలోని ఖానాపురం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్,యాసంగి సీజన్‌లో రైతుల వద్ద నుండి 14 కొనుగోలు కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తామన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత దేశంలోనే ఆయనకే దక్కిందన్నారు. దేశంలో ఎక్కడా, ఏ ప్రభుత్వం కూడా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం లేదు. రైతులు లాభపడాలన్నదే సిఎం కేసీఆర్ లక్ష్యమని రైతులు బాగా డిమాండు ఉండే ఆయిల్ ఫామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, డిఆర్‌డిఓ సన్యాసయ్య, జెడ్పీటీసి శ్రీనివాస్ జ్యోతిర్మయి, ఎంపీపి ఈదురు రాజేశ్వరి, వ్యవసాయ శాఖాధికారి ఛత్రునాయక్, సివిల్ సప్లై డిఎం కృష్ణవేణి, ఆర్డీవో రమేష్, సర్పంచ్ సోమలక్ష్మి, పిఎసిఎస్ ఛైర్మన్ హరిప్రసాద్, తహశీల్దారు రాఘవరెడ్డి, ఎంపీడీవో కుమార్, డిపిఎం నళిని, ఎంపీటీసీలు, తదితరులుపాల్గొన్నారు.

## కన్నుల పండుగగా తులసీ కళ్యాణం

**ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త:**
స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయంలో శనివారం దాత్రి నారాయణుని, తులసీదేవి కళ్యాణం మహోత్సవాన్ని క న్నుల పండగగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో వచ్చే క్షీరాబ్ధి ద్వాదశి నందు దాత్రి నారాయణుని , తులసీ దేవి కళ్యాణాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో శనివారం సాయంత్రం శ్రీ సీతారమచంద్రస్వామివారి ఆలయ ప్రాంగణంలో అ ర్చకులు నాగేశ్వరరావు శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోశ్చరణల నడుమ దాత్రి నారాయణుని, తులసీ దేవీ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మోడెం రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు గాడి చర్ల సాంబయ్య, వినయ్ గౌడ్, వి. నరేష్, నాగ శివుడు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ప్రభుత్వాసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచాలి

### వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, ప్రభాతవార్త:**



నిత్యం ప్రభుత్వాసుపత్రులకు నిరుపేదలు ఎక్కువ శాతం వస్తుంటారని వైద్యాధికారులు సాధారణ ప్రసవాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో వైద్యాధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గర్భిణీ మహిళలకు ఆరోగ్య పరిస్థితులను బట్టి సాధారణ ప్రసవానికే ప్రాధాన్యత ఇవ్వాలని అవకాశం లేకపోతే సి సెక్షన్ చేపట్టాలని అంతేకాని ఆపరేషన్లతో కాన్పులు చేయవద్దని సూచించారు. మొదటి కాన్పులు ప్రభుత్వాసుపత్రిలో వంద శాతం అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నిద్రమత్తులో 'హెచ్‌ఎం'

**ఐనవోలు, ప్రభాతవార్త**



బడి పిల్లలకు విద్యాబుద్దులు నేర్పించి సక్రమ మార్గంలో ఉంచే గురువు తన బాధ్యతను మరిచి తరగతి గదిలోనే ఓ హెచ్‌ఎం దర్జాగా నిద్రిస్తున్నాడు. హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి గ్రామంలో మూతపడిన ప్రభుత్వ పాఠశాలను స్థానిక ప్రజాప్రతినిధులు తల్లిదండ్రుల సహకారంతో పునః ప్రారంభించుకొని ఉత్తమ ఫలితాలు సాధిస్తూ రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా గుర్తింపు పొందింది.అలాంటి పాఠశాలలో తల్లిదండ్రుల ఆశయాలకు భంగం కల్గించే విధంగా హెచ్‌ఎం ప్రతాప్‌రత్నకు మార్ వ్యవహరిస్తున్నారని ఎస్‌ఎంసి కమిటీ సభ్యులు పేర్కొన్నారు.బాధ్యత గల హెచ్‌ఎం నిద్రపోవడం పట్ల తమ పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు, పాఠశాల యజమాన్య కమిటీ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.హెచ్‌ఎం విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు పాఠశాల మళ్లీ మొదటికి వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల సక్రమంగా సాగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## క్రీడామైదాన పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్



**గార్ల, నవంబర్5 ప్రభాతవార్త:**
గ్రామాలలోని యువత, విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంచి క్రీడానైపుణ్యాలను పెంపొందించేందుకు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడామైదాన పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రభుత్వలక్ష్యానికి సహకరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం మండల పరిధి ముల్కనూరు పంచాయితీ గుంపెళ్ళగూడెం గ్రామంలోని క్రీడామైదానాన్ని, నర్సరీని సర్పంచ్ వట్టం జానకీరాణి, మండల అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు క్రీడామైదానం పనులు వేగవంతం చేసి సకాలంలో పూర్తిచేసి క్రీడాకారులకు వినియోగంలోకి తేవాలన్నారు. నర్సరీ పనులను మొక్కల పెంపకం విధానాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ సయ్యద్ సలీం, తహశీల్దార్ ఈ.రాము, ఎంపిడిఓ రవీందర్, ఏపిఓ సజన్‌స్వరూప్, సర్వేయర్ వెంకన్న, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ, తదితరులున్నారు.